www.peoplesnews.in

# హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్  సంపుటి : 16  సంచిక : 88 బుధవారం, ఆగస్టు 12, 2026 , పేజీలు - 12  వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




## సగర్వంగా హర్ ఘర్ తిరంగా

- ఇన్‌స్టా వేదికగా ప్రధాని మోడీ పోస్ట్




# పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలి

● పెండింగ్ భూసేకరణ పనులు త్వరగా పూర్తి ● మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు ● అధికారులతో సమిక్షలో సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్,ఆగస్టు 11 :** హైదరాబాద్ పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మెట్రో ఫేజ్-2 పనుల్లో వేగం పెంచాలని దిశానిర్దేశంచేశారు. ఎంజీబీఎస్ - చాంద్రాయణగుట్ట మెట్రో కారిడార్‌పై కీలక నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొన్నారు. 7.5 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. మెట్రో పనులకు వీలైనంత త్వరగా టెండర్ పక్రియ ప్రారంభించాలని సూచించారు. పాతబస్తీ మెట్రో

మిగతా2లో...



## విషాదాన్ని మిగిల్చిన కొలంబియా భూకంపం


- 132కు చేరిన మృతుల సంఖ్య
- శిథిలాల కింద పెద్ద సంఖ్యలో ప్రజలు
- సహాయక చర్యలు ముమ్మరం చేసిన ప్రభుత్వం




## జేపీసీ పరిశీలనకు ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లు

**న్యూఢిల్లీ,ఆగస్టు 11 :** వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎలాంటి చర్చలు లేకుండానే పలు బిల్లు లపై మోడీ ప్రభుత్వం ఆమోద ముద్ర వేయించుకుంటుంది. సోమవారం లోక్ సభలో విదేశీ విరాళాల

మిగతా2లో...



## రేవంత్ షెల్ కంపెనీల బాగోతం త్వరలోనే బండారం బయటపెడతాం

- సిఎం సోదరులంతా పెద్దపెద్ద కంపెనీ ఓనర్లు: కెటిఆర్



**హైదరాబాద్,ఆగస్టు 11 :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరులంతా పెద్ద పెద్ద కంపెనీలకు యజమానులవుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఒక్క ఉద్యోగి కూడా లేకుండా కొత్తకొత్త కంపెనీలు ఏర్పాటుచేస్తున్నారని విమర్శించారు.సీఎం సోదరులు చిన్నచిన్న ఇంటి అడ్రస్‌లతో పెద్దపెద్ద కంపెనీలు రిజిస్ట్రేషన్ చేయించారు. అలాంటి ఊరుపేరు లేని కంపెనీలకు రాష్ట్రప్రభుత్వం రూ.200 కోట్ల విలువైన 5 ఎకరాల భూమి కేటాయించింది. అనుముల కొండల్‌రెడ్డి టెసరాక్ కంపెనీ ఛైర్మన్ అని లింక్‌డిన్ ప్రొఫైల్‌లో పెట్టుకున్నారు. సీఎం మరో సోదరుడు జగదీశ్‌రెడ్డి కాంట్రాక్టులు చేసుకుంటున్నారు. సీఎం బామ్మర్ది సృజన్‌రెడ్డికి సింగరేణిలో కాంట్రాక్టు ఇచ్చారని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ షెల్ కంపెనీల బాగోతాన్ని

మిగతా2లో...



## జెనోమ్ వ్యాలీలో 'యామ్జెన్' పరిశోధన కేంద్రం

మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఎంఓయూ

**హైదరాబాద్,ఆగస్టు 11 :** గ్లోబల్ దిగ్గజ బయోటెక్నాలజి సంస్థ 'యామ్జెన్' జెనోమ్ వ్యాలీలో అత్యాధునిక పరిశోధన, ఆవిష్కరణల కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. ఈ మేరకు మంగళవారం నాడు సచివాలయంలో ఐటి, పరిశ్రమల మంత్రి

మిగతా2లో...

## నిర్ణీత గడువులోగా ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పూర్తి

- కారిడార్ కింద బిటి రోడ్డు పనులు ఈ నెలాఖరుకు పూర్తి చేయాల్సిందే
- ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ సమీక్షలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



**హైదరాబాద్,ఆగస్టు 11 :** రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిర్ణీత గడువులోగా ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు పూర్తి కావాల్సిందేనని, నిర్లక్ష్యాన్ని,పనుల్లో ఆలస్యాన్ని అస్సలు సహించేది లేదని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల పురోగతిపై రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.
సమీక్షలో ఆర్ అండ్ బి సి.ఈ ధర్మారెడ్డి, పలువురు అధికారులు,నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. అటు వైపు నిత్యం ప్రయాణించే వారికి ఏళ్ల తరబడి నరకప్రాయంగా మారిందని,అందుకోసమే 2026 దసరా నాటికి పూర్తి చేస్తామని ప్రజలకు మాట ఇచ్చాం...మాట ప్రకారం చేసి తీరాల్సిందేనని

మిగతా2లో...

## 3.43 కోట్ల మందికి 'స్మార్ట్' ఆహార భద్రత



- ఆగస్టు 15న సంగారెడ్డి నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
- రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో ఏకకాలంలో కార్యక్రమాలు
- 1.06 కోట్ల కార్డులు.. ప్రతి లబ్దిదారుడికి నెలకు 6 కిలోల ఉచిత సన్నబియ్యం
- 2025 జనవరి 26 నుంచి కొత్తగా 16.32 లక్షల ఆహార భద్రత కార్డులు
- ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- ఏర్పాట్లలో ఎక్కడా లోటు ఉండొద్దు: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్,ఆగస్టు 11 :** పంద్రాగస్టు రోజు సంగారెడ్డి పట్టణంలో లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జనసమీకరణ, భద్రత, వేదిక తదితరాంశాలపై ఫోకస్ పెట్టింది. ఇదే అంశంపై మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సంగారెడ్డి కలెక్టర్ ప్రతీక్ జైన్, నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, సెట్విన్ చైర్మెన్ గిరిధర్ రెడ్డితోపాటు పలువురు ఉన్నతాధికారులు

మిగతా2లో...







## నిషేధిత భూములపై ప్రజలు ఆందోళన చెందొద్దు

● చట్టబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం ● యుద్ధ ప్రాతిపదికన దరఖాస్తులను పరిష్కరించాలి ● నెల 14లోగా అన్ని డాక్యుమెంట్లను ఆన్‌లైన్‌లో అప్ లోడ్ చేయాలి ● ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో రాజీ లేదు ● సబ్ రిజిస్ట్రార్లకు విచక్షణాధికారాలకు చెక్ ● ఆన్‌లైన్‌లో ఉన్న వివరాల మేరకే నిర్ణయాలు ● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

# విషాదాన్ని మిగిల్చిన కొలంబియా భూకంపం

**న్యూఢిల్లీ, 11:** కొలంబియాలో భారీ భూకంపం పెను విషాదాన్ని మిగిల్చింది. సోమవారం పశ్చిమ కొలంబియాలో 7.4 తీవ్రతతో ఏర్పడిన భూకంపం ధాటికి మరణించిన వారి సంఖ్య 132కు చేరింది. మరో 570 మంది గాయపడ్డారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక బృందాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. భూకంప కేంద్రం చోకో ప్రాంతంలోని శాన్ జోసె డెల్ పాల్మార్ సమీపంలో ఉన్నట్టు అమెరికా జియోలాజికల్ సర్వే వెల్లడించింది. భూకంపం సుమారు 107 కిలోమీటర్ల లోతులో సంభవించింది. దీని ప్రకంపనలు కొలంబియాలోని కాలీ, పెరీరా, మానిజాలెస్, బొగోటా తదితర ప్రాంతాలతోపాటు పొరుగు దేశాల్లోనూ నమోదయ్యాయి. భూకంప ధాటికి అనేక ప్రాంతాల్లో భవనాలు కుప్పకూలాయి. కాలీలోని ఓ ఆసుపత్రిలో పీడియాట్రిక్, నియోనేటల్ విభాగాలు దెబ్బతిన్నాయి. శిథిలాల కింద చిక్కుకున్న పలువురిని రక్షణ సిబ్బంది వెలికితీశారు. ఆసుపత్రుల్లోని కొంతమంది రోగులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కాలీలోనే 30 శాతం వరకు ఆసుపత్రి నిర్మాణం దెబ్బతిన్నట్టు స్థానిక అధికారులు తెలిపారు. పెరీరా, కాలీ నగరాల్లో భవనాల కూలిపోవడంతో భారీగా ప్రాణనష్టం సంభవించింది. మానిజాలెస్‌లోని చారిత్రక కేథడ్రల్ టవర్ ఒకటి కూలిపోయింది. పలు ఇళ్లు, ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు కూడా దెబ్బతిన్నాయి. భూకంప తీవ్రత దృష్ట్యా కొలంబియా ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించింది. సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు సైనిక బలగాలను రంగంలోకి దించింది. శిథిలాల కింద చిక్కుకున్న వారిని సజీవంగా బయటకు తీసుకురావడమే తమ తొలి ప్రాధాన్యమని అధ్యక్షుడు అబెలార్డో డి లా ఎస్ప్రియెల్లా తెలిపారు. సైన్యం ప్రత్యేక శిక్షణ పొందిన రెస్క్యూ సిబ్బంది, శిథిలాల్లో చిక్కుకున్న వారిని గుర్తించే పరికరాలు, శునక దళాలను రంగంలోకి దించింది. రిమోట్ ప్రాంతాల్లో రహదారులు, సమాచార వ్యవస్థలు దెబ్బతినడంతో సహాయక చర్యలకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. భూకంపం కారణంగా పశ్చిమ కొలంబియాలోని పలు విమానాశ్రయాల్లో కార్యకలాపాలు నిలిచిపోయాయి. పెరీరా, మానిజాలెస్, ఆర్మేనియా, కార్టాగో, బ్యూనవెంచురా తదితర విమానాశ్రయాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. కొన్ని చోట్ల వైద్య, ప్రభుత్వ విమానాలకు మాత్రమే అనుమతి ఇస్తున్నారు. మరోవైపు కొలంబియాకు సాయం చేసేందుకు పలు దేశాలు ముందుకొచ్చాయి. ఈక్వెడార్ 47 మంది రెస్క్యూ సిబ్బంది, శిక్షణ పొందిన శునకాలు, ప్రత్యేక పరికరాలను పంపేందుకు సిద్ధమైంది.

# నిర్ణీత గడువులోగా ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

సమీక్షలో మంత్రి పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పూర్తి జవాబుదారిగా వ్యవహరిస్తుందనీ,ఏళ్ల తరబడి అవస్థ పడుతున్న ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సురక్షిత ప్రయాణం అందించేలా చేద్దామని,అందుకు అనుగుణంగా అధికారులు మనసుపెట్టాలని ప్రత్యేకంగా కోరారు. మ్యాన్ పవర్ పెంచి..మూడు షిఫ్టుల్లో పనులు చేయాలనీ,రాత్రి వేళల్లో 11 నుండి ఉదయం 6గంటల వరకు నిరంతరాయంగా పనులు జరగాలనీ మంత్రి ఆదేశించారు.కారిడార్ కింద 6.25కి.మీ బిటి రోడ్డు పనులు ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని తేల్చి చెప్పారు. ప్రతి పది రోజులకు ఒకసారి తాను స్వయంగా క్షేత్రస్థాయి పనుల పురోగతి సమీక్షిస్తానని.. అందుకు తగ్గట్టుగా రోజువారీ వర్క్ ప్రోగ్రెస్ అధికారులు సమీక్షించాలని మంత్రి ఆదేశించారు. ÷-రస్తుతం క్షేత్ర స్థాయిలో నడుస్తున్న పనులపై మంత్రి కూలంకషంగా చర్చించారు.. సైట్ లోని కచ్చితమైన వాస్తవ పరిస్థితులు చెప్పాలని మంత్రి అధికారులు,వర్క్ ఏజెన్సీని అడిగారు. ప్రస్తుతం ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ 60? మేర పనులు పూర్తయ్యాయని మరో 40శాతం పనులు వేగంగా జరుగుతున్నాయని అధికారులు,వర్క్ ఏజెన్సీ ప్రతినిధులు వివరించారు.

ఇరువైపుల లాంచింగ్ గడ్డర్లతో పనుల్లో వేగం పెంచాలనీ మంత్రి సూచించారు. ఉప్పల్ వైపు నుండి జరుగుతున్న పనుల పురోగతిని మంత్రి ఆరా తీశారు..ఇప్పటికే ఒక స్లాబ్ పూర్తయిందని,రెండో స్లాబ్ పనులు పురోగతిలో ఉన్నాయని అధికారులు వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాత్రిపూట పనుల వల్ల,వర్షాల వల్ల నిర్మాణం పూర్తికి మరింత సమయం పట్టే అవకాశం ఉన్నదనీ నిర్మాణ సంస్థ సమీక్ష సందర్భంగా విజ్ఞప్తి చేసింది. 2026 అక్టోబర్ 31 నాటికి అందుబాటులోకి తెస్తామని ఇప్పటికే డెడ్ లైన్ పెట్టుకున్నాం..ప్రజల ట్రాఫిక్ ఇబ్బందులు గురించి ఆలోచించాలని మంత్రి అన్నారు. వర్క్ ఏజెన్సీ విజ్ఞప్తి పట్ల మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. నుల్లో మరింత వేగం పెంచాలని,మ్యాన్ పవర్ పెంచి మూడు షిఫ్టుల్లో పనిచేయాలని తెగేసి చెప్పారు. నెలకు ఆరు స్లాబుల చొప్పున పూర్తి చేస్తామని నిర్మాణ సంస్థ మంత్రికి తెలిపింది. అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులు సమాంతరంగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. 2026 సంవత్సరంలో ఎట్టి పరిస్థితుల్లో ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ ప్రజలకు అందుబాటులోకి తేవాల్సిందేనని ఆర్ అండ్ బి అధికారులు,వర్క్ ఏజెన్సీ ఆ దిశగా పనిచేయాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

## నిషేధిత భూములపై ప్రజలు ఆందోళన చెందొద్దు

**హైదరాబాద్,ఆగస్టు 11 :** భూముల రెగ్యులరైజ్‌కు సంబంధించి ప్రభుత్వం ఇప్పటివరకు జారీ చేసిన అన్ని డాక్యుమెంట్లను ఈనెల 14వ తేదీలోగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం సచివాలయంలో 22ఏ అంశంపై హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్- మలాజ్‌గిరి, సంగారెడ్డి కలెక్టర్లు, జిల్లా సబ్ రిజిస్ట్రార్లతో సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిషేధిత ఆస్తుల(22ఏ) జాబితాకు సంబంధించి అపోహలను తొలగించేందుకు ప్రభుత్వం ఇప్పటి వరకు జారీ చేసిన జీవోలు, ఉత్తర్వులు, మెమోలు, భూసేకరణ ప్రొసీడింగ్స్, లే-అవుట్ల అనుమతులు తదితర వివరాలతో కూడిన అన్ని డాక్యుమెంట్లను ఇందులో పొందుపరచాలని ఆదేశించారు.

# సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆటోను ట్యాంకర్ ఢీకొన్న ఘటనలో ఏడుగురు మృతి
- మరో ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

**సంగారెడ్డి,ఆగస్టు 11 :** సంగారెడ్డి జిల్లాలో రెండు ఘోర రోడ్డు ప్రమాదాల్లో మొత్తం 9మంది దుర్మరణం చెందారు. ఈ రెండు వేర్వేరు ప్రమాదాలు జిల్లాలో జరగడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. జహీరాబాద్ మండలం సత్వార్ వద్ద ఆటోను ట్యాంకర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం పాలవగా.. మరో ఐదుగురికి తీవ్రగాయాలయ్యాయి. వీరంతా కర్ణాటకలోని బీదర్ జిల్లా రాజగిరికి చెందిన వ్యవసాయ కూలీలుగా గుర్తించారు. క్షతగాత్రులను జహీరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కర్ణాటక రాష్ట్రం హుమనాబాద్ నుంచి జహీరాబాద్ వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.ప్రతిరోజు కూలి పని కోసం జహీరాబాద్ చుట్టు పక్కల ప్రాంతాలకు కూలీలు వస్తూ ఉంటారు. ఆటోలో మొత్తం 14 మంది ఉన్నట్లు సమాచారం. ఆయిల్ ట్యాంకర్ హైదరాబాద్ వైపు నుంచి కర్ణాటకకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులు కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లాలోని రాజగిరికి చెందినవారిగా గుర్తించారు. సమాచారం అందగానే పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలోనే జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. కోహీర్ మండలం వెంకటాపూర్ కూడలి సమీపంలో 65వ నంబరు జాతీయ రహదారిపై ఓ కారు రోడ్డు డివైడర్ పైనుంచి అవతల వైపు ఎగిరి పడింది. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా.. నాలుగు వాహనాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

# ప్రతి విద్యార్థికి ప్రపంచస్థాయి విద్య

(మొదటి పేజీ తరువాయి)

రూపుదిద్దుకుంటున్నాయి. ఆర్థిక, సామాజిక అసమానతలకు ముగింపు పలుకుతూ.. కులం, మతం, ప్రాంతం, కుటుంబ నేపథ్యం అనే గీతలను చెరిపేస్తూ.. ప్రతి చిన్నారికి ప్రపంచ స్థాయి విద్యను అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక వసతులతో నిర్మితమవుతున్న ఈ విద్యాలయాలు.. పేద కుటుంబాల పిల్లలను రేపటి శాస్త్రవేత్తలుగా, పరిపాలకులుగా, పారిశ్రామికవేత్తలుగా, నవభారత నిర్మాతలుగా తీర్చిదిద్దే జ్ఞాన మందిరాలుగా నిలవబోతున్నాయి. పేద పిల్లల కలలకు చిరునామాగా... తెలంగాణ మోడల్‌కు ప్రతీకగా... యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తరతరాల భవిష్యత్తును మార్చబోతున్నాయి' అంటూ ఎక్స్‌లో సీఎం పోస్ట్ చేశారు.

## పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)

పనులపై సంబంధిత అధికారులతో సీఎం మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు కొనుగోలు చేయాలని సూచించారు. ప్రస్తుత టెక్నాలజీపై ఢిల్లీ మెట్రో సలహాలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. డిసెంబర్‌లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత సమ్మిట్ పెట్టుబడులపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ నిర్వహణకు ప్లాన్ చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. వివిధ రంగాల్లో గుర్తింపు పొందిన ప్రముఖులను సన్మానించాలని సూచించారు. గత ఏడాది పెట్టుబడులు, పురోగతిపై పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. పెట్టుబడుల్లో మరింత పురోగతికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

## జెనోమ్ వ్యాలీలో 'యామ్జెన్' పరిశోధన కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ప్రభుత్వంతో ఎంఓయు చేసుకుంది. అంతకు ముందు శ్రీధర్ బాబుతో భేటీ అయిన యామ్జెన్ ఇండియా ప్రతినిధులు హైదరాబాద్ కేంద్రంగా తమ కార్యకలాపాల విస్తరణపై చర్చించారు. సమావేశానంతరం యామ్జెన్ ఇండియా ఎండీ నవీన్ గుళ్లపల్లి, తెలంగాణా ప్రభుత్వ పరిశ్రమల ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్యలు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. జెనోమ్ వ్యాలీలో ఏర్పాటు చేస్తున్న ఈ పరిశోధన కేంద్రంలో స్థానిక ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వెల్లడించారు. యామ్జెన్ ఇటీవల 3 వేల మంది ఉద్యోగులతో అతి పెద్ద జిసిసిని ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. ఔషధ రంగ దిగ్గజ కంపెనీలు తెలంగాణా పట్ల అపార విశ్వాసం కనబర్చడం తమ ప్రభుత్వానికి దక్కిన గౌవరమని ఆయన అన్నారు. లైఫ్ సైన్సెస్ కంపెనీలకు రాష్ట్రం ఒక ముఖ్యమైన వేదికగా మారడం పట్ల శ్రీధర్ బాబు సంతోషం వ్యక్తం చేసారు. ఉద్యోగ అవకాశాల్లో ఇక్కడి యువతకు ప్రాధాన్యతనిచ్చి నియామకాలు జరపాలని యామ్జెన్ యాజమాన్యానికి ఆయన సూచించారు. నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, జీనోమ్ వ్యాలీ వంటి అభివృద్ధి చెందిన ఎకోసిస్టమ్ కారణంగా తెలంగాణ ప్రపంచ లైఫ్ సైన్సెస్ సంస్థలకు కీలక గమ్యస్థానంగా ఎదుగుతోందని ఆయన అన్నారు. దాదాపు 100 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న యామ్జెన్ క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, ఎముకల ఆరోగ్యం, ఇన్‌ఫ్లమేషన్, శ్వాసకోశ వ్యాధులు, అరుదైన వ్యాధులు తదితర తీవ్రమైన అనారోగ్య సమస్యలకు వినూత్న చికిత్సలను అభివృద్ధి చేస్తోంది. ఎంఓయు కార్యక్రమంలో పరిశ్రమల ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, తెలంగాణా లైఫ్ సైన్సెస్ సిఇఓ సర్వేశ్ సింగ్ పాల్గొన్నారు.

# జేపీసీ పరిశీలనకు ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

క్రమబద్ధీకరణ (ఎఫ్‌సీఆర్ఏ) సవరణ బిల్లు-2026పై విపక్షాలు పలు సందేహాలు లేవనెత్తిన పట్టించుకోకుండా హడవిడిగా ఆమోదించారు. దీంతో సదరు బిల్లుపై పలు రాష్ట్రాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఎఫ్‌సీఆర్ఏ బిల్లును వెనక్కి తీసుకోవాలని తమిళనాడు శాసనసభ మంగళవారం ఏకగ్రీవంగా ఒక తీర్మానం చేసింది. రాష్ట్రాలు, సంబంధిత వర్గాలతో విస్తృతంగా సంప్రదింపులు జరపాలని సూచించింది. మిజోరంలో వివిధ క్రైస్తవ మత విభాగాలకు చెందిన వేలాది మంది ఐజ్వాల్‌లో ప్రతిపాదిత సవరణలకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. మిజోరం కౌన్సిల్ ఆఫ్ చర్చెస్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ జరిగింది. ఈ విమర్శల నేపథ్యంలో ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లుపై మోడీ సర్కార్ వెనక్కి తగ్గింది.విదేశీ విరాళాల క్రమబద్ధీకరణ (ఎఫ్‌సీఆర్ఏ) సవరణ బిల్లు-2026ను సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) పరిశీలనకు పంపన్నుట్లు సమాచారం. కాగా, ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లును 2026 మార్చి 25న లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఎఫ్‌సీఆర్ఏ నమోదు రద్దైన, స్వచ్ఛందంగా వదులుకున్న లేదా పునరుద్ధరణ పొందని సంస్థలకు చెందిన విదేశీ విరాళాలు, ఆస్తుల పర్యవేక్షణ, నిర్వహణ, వాటి భవిష్యత్ వినియోగానికి ఒక వ్యవస్థను ఏర్పాటు చేయడం దీని లక్ష్యం. చట్టంలోని జరిమానా విధానంలో మార్పులు కూడా ఇందులో ప్రతిపాదించారు. ఎఫ్‌సీఆర్ఏ నమోదు రద్దు అయినప్పుడు లేదా పునరుద్ధరణ జరగనప్పుడు చర్చిలు, స్వచ్ఛంద సంస్థల ఆస్తులను స్వాధీనం చేసుకోవడం లేదా విక్రయించే పరిస్థితులు ఏర్పడతాయని నిరసనకారులు అభ్యంతరం వ్యక్తం చేశారు.

# సగర్వంగా హర్ ఘర్ తిరంగా

**న్యూఢిల్లీ,ఆగస్టు 11 :** భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీమంగళవారం ఓ వీడియో పోస్టు చేశారు. ఆగస్టు 15న జెండా పండుగను ప్రజలంతా సగర్వంగా నిర్వహించుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారు. దేశ ప్రజలంతా 'హర్ ఘర్ త్రివర్ణ' ప్రచారంలో చురుకుగా పాల్గొనాలని కోరారు. స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులర్పించాలని మోదీ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆగస్టు 15ని గర్వంగా జరుపుకోండి, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించండి, వికసిత్ భారత్ కోసం ప్రతిజ్ఞ చేయండి. హర్ ఘర్ తిరంగా, ఘర్ ఘర్ తిరంగా, హర్ మన్ తిరంగా' అని ఆయన పేర్కొన్నారు. అలాగే, ప్రతి ఇంటిలోనూ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఓ వేడుకలా నిర్వహించాలని కోరారు. త్రివర్ణ పతాకం మనకు గర్వకారణమని, దేశం కోసం ఎల్లప్పుడూ సేవలందించేందుకు అది నిరంతరం స్ఫూర్తినిస్తుందని ప్రధాని చెప్పుకొచ్చారు. ఈసారి హర్ ఘర్ తిరంగా ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొని, భారత్ నిర్మాణానికి దోహదపడాలని ఆకాంక్షించారు. అలాగే, ఈ ఏడాది వందేమాతరం జాతీయ గీతం ఇతివృత్తంగా వేడుకలు నిర్వహించనున్నట్లు మోదీ పేర్కొన్నారు.

# రేవంత్ షెల్ కంపెనీల బాగోతం త్వరలోనే బండారం బయటపెడతాం

(మొదటి పేజీ తరువాయి)

బయటపెడతామని హెచ్చరించారు.మంగళవారంతెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. అనుముల కొండల్‌రెడ్డి టెస్రాక్ట్ సంస్థకు చైర్మన్‌గా ఉన్నానని ఆయనే చెప్పారని అన్నారు. రేవంత్ బ్రదర్స్ సూటు బూట్లతో కంపెనీలు ఎలా పెట్టారని ప్రశ్నించారు. టెస్రాక్ట్ కంపెనీలో ఒక్క ఎంప్లాయి కూడా లేరని.. లక్ష రూపాయలతో ఆ కంపెనీ పెట్టడం ఎలా సాధ్యమని నిలదీశారు. ఆ కంపెనీకి వేల కోట్ల భూములు ఎలా కేటాయించారని ప్రశ్నించారు. రూ. 2వేల కోట్ల విలువ చేసే స్థలాన్ని రూ. 7 వేల కోట్లకు కేటాయించారని ప్రస్తావించారు. ఆ కంపెనీకి కొండల్‌రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని మంత్రి శ్రీధర్ బాబు ఎలా చెబుతారని నిలదీశారు. శ్రీధర్‌బాబుకి తన శాఖలో ఏం జరుగుతుందో తెలియదా.? లేక సీఎం వత్తిడికి తలొగ్గరా అని ప్రశ్నల వర్షం కురిపించారు. కర్ణాటకలో అక్కడి ప్రభుత్వం సీఎం భార్యకు మూడెఎకరాలు కేటాయించడంపై కేసు నమోదైందని తెలిపారు. ముడా స్కాంలో సిద్ధరామయ్య రాజీనామా చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. అనుముల కొండల రెడ్డి టెస్రాక్ట్ సంస్థ కి చైర్మన్‌గా ఆయనే పేర్కొన్నారు. కొండల్‌రెడ్డికి సంబంధం లేకుంటే యూఎస్ కౌన్సిల్ మీటింగ్‌కి ఎలా వెళ్లారని నిలదీశారు. ఈ భూ కేటాయింపులను వదలబోమని వార్నింగ్ ఇచ్చారు. తిరుపతిరెడ్డి ఏ హోదాలో అధికారిక సమావేశాలకు వెళ్తారని ప్రశ్నించారు. ప్రజలకు పట్టాలు ఏ హోదాలో ఇస్తారని నిలదీశారు. రాష్ట్ర గవర్నర్‌నీ కలిసి ఈ విషయంపై విచారణ జరపాలని కోరతామని అన్నారు. 74 లక్షల ఓట్లు తొలగిస్తారనేది ఆందోళనకరమైన విషయమని చెప్పుకొచ్చారు. ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల తర్వాత పార్టీ నేతలు న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అర్హుల ఓట్లు కోల్పోకుండా చూస్తామని అన్నారు. తెలంగాణకు అన్యాయం చేసే జీఆర్ఎంబీ మీటింగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం వెళ్తుందా లేదా స్పష్టం చేయాలన్నారు. జలసౌదాలో జరిగే జీఆర్ఎంబీ అజెండా మార్చుకుంటే జలసౌధను ముట్టడిస్తామని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌కి జాతీయ హోదా ఇవ్వలేమని కేంద్ర చెప్పినా బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. వరుణ యాగం చేయడం తప్పు కాదు కానీ ప్రభుత్వం చేయాల్సిన పని చేయాలని కేటీఆర్ పేర్కొన్నారు.

# 3.43 కోట్ల మందికి 'స్మార్ట్' ఆహార భద్రత

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. అన్ని జిల్లాల కలెక్టర్లతోనూ మంత్రి వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వైరల్ ఫీవర్‌తో బాధపడుతుండటం వల్ల ఈ సమావేశానికి హాజరుకాలేకపోయారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సంగారెడ్డి బహిరంగ సభను జయప్రదం చేసేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. జన సమీకరణ, భద్రత, ఇతర ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 1.06 కోట్ల కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఈనెల 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారంభించనున్నట్టు తెలిపారు.అదే రోజు ఏకకాలంలో అన్ని జిల్లాల్లో కార్డులను పంపిణీ చేయాలని ఆదేశించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాల నుంచి మొత్తం పది మంది లబ్ధిదారులకు సీఎం స్వయంగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తారని తెలిపారు. ఆ మేరకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను ఆదేశించారు. స్మార్ట్ రేషన్ కార్డుల వల్ల రాష్ట్రంలోని 3.42 కోట్ల మంది అర్హులైన లబ్ధిదారులు ప్రయోజనం పొందనున్నారని చెప్పారు. ప్రజాపంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా ప్రతి అర్హుడికి ప్రతి నెలా ఆరు కిలోల నాణ్యమైన సన్నబియ్యాన్ని ఉచితంగా ప్రభుత్వం పంపిణీ చేస్తున్నదని తెలిపారు. సుమారు 2.16 లక్షల మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని ఇందుకోసం సరఫరా చేస్తోందని చెప్పారు. స్మార్ట్ కార్డుల ద్వారా రాష్ట్రంలో ఆహార భద్రతను మరింత బలోపేతం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హత కలిగిన ప్రతీ కుటుంబానికి ఆహార భద్రతను కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు జిల్లా కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై చీకటి కూపం

●పసర చౌరస్తా ప్రమాదాలకు అడ్డా

ఫైడ్లైట్లు మొరాయించడంతో, రాత్రిపూట వాహనదారుల ప్రాణాలు గాలిలో

●పంచాయతీ పాలకవర్గం వెంటనే స్పందించాలి - గ్రామస్తుల ఆగ్రహం





**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 11 (పీపుల్స్ న్యూస్)**

పసర చౌరస్తాలోని జాతీయ రహదారి 163 పై నెలలుగా వీధి దీపాలు పనిచేయడం లేదు. నాలుగు వైపులా రహదారులు కలిసే ఈ చౌరస్తా రాత్రి సమయంలో చీకటి కూపంగా, ప్రమాదాలకు అడ్డాగా మారింది. ఫైడ్లైట్లు వెలుగకపోవడంతో రోడ్డు మొత్తం చీకటిమయంగా ఉంటోంది. దీంతో రాత్రివేళ రహదారిపై గేదెలు పడుకోవడం సర్వసాధారణమైంది. వెలుతురు లేక గుర్తించలేక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికే ఇక్కడ పలు ప్రమాదాలు జరిగినా అధికారులు పట్టించుకోవడం లేదు.

**మంత్రులు, అధికారులు చూసినా చూడనట్లే...?**

ఈ రహదారి వెంట అధికారులు, మంత్రులు రోజూ వెళ్తూనే ఉం టారు. వస్తూనే చూస్తున్నారు. కానీ వెలుగులు లేని రహదారిని మాత్రం పట్టించుకోవడం లేదు అని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాతనైనా స్పందించే నాధుడు కరువయ్యాడని వారు ఆవేదన చెందుతున్నారు.

**పంచాయతీ పాలకవర్గం వెంటనే స్పందించాలి**

వెంటనే పసర గ్రామపంచాయతీ పాలకవర్గం స్పందించి చౌరస్తాలోని ఫైడ్లైట్లను మరమ్మతులు చేయించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రోజూ వేలాది లారీ వాహనాలు, స్కూల్ బస్సులు, ఆర్టీసీ బస్సులు రాకపోకలు సాగించే ఈ జాతీయ రహదారిపై వెంటనే వెలుగులు నింపి, ప్రజల ప్రాణాలు కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు. నిర్లక్ష్యం కొనసాగితే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఫసర గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

## జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన సర్పంచ్ల ఫోరం





**తుర్కపల్లి, ఆగస్టు 11**

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన సాక్షి జర్నలిస్టు దుగ్యాల రవికుమార్ మరణించడంతో ఆయన కుటుంబానికి 40 వేల రూపాయలు, ప్రజాతంత్ర జర్నలిస్టు ముత్రాజుపల్లి చంద్రం ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు, పిఎసిఎస్ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి, సర్పంచులు సోమోల వెంకటేష్, బొత్త రాములు, ధూప్ సింగ్ నాయక్ ,రాజారాం నాయక్, సీతరాజు, సుధాకర్ నాయక్, సంతోష్ రెడ్డి, గుండా సిద్ధులు, సతీష్ కుమార్, సోన్నాయిల రఘు, రజిని సురేందర్ నాయక్, కర్రే మాధవి కరుణాకర్ గౌడ్, జేరుపోతుల కరుణాకర్, డొంకన రేణుక వెంకటేష్, పాంగల పవనిత బాలకృష్ణ ,పిఎసిఎస్ డైరెక్టర్లు గుగులోతు హనుమంతు నాయక్, పల్లె పహాడ్ ఉపసర్పంచ్, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక..



**చిట్యాల,ఆగస్టు 11**

చిట్యాల మండలం చిన్న కాపర్తి లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పొలిమేర దశరథ అధ్యక్షతన గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షులుగా వలిగొండ సురేష్ మాదిగ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఒ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు మేడి శంకర్ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ రానున్న రోజుల్లో నిర్వహించే మరో ఉద్యమానికి మాదిగలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ రాష్ట్రంలో అధిక సంఖ్యలో ఉన్న మాదిగలు అసమానతలకు అవమానాలకు అణిచివేతకు వివక్షతకు ఇంకా గురవుతూనే ఉన్నారని కావున అసమానతలులేని, వివక్షత లేని సమాజాన్ని నిర్మించడం కోసం జరుపబోయే పోరాటంలో మాదిగలందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు ఎర్రసాని గోపాల్ మాదిగ, మేడి కృష్ణ మాదిగ, మంకాల శ్రీను మాదిగ, వలిగొండ రామచందర్ మాదిగ, పెరిక ఈశ్వరయ్య మాదిగ, పెరుక సోమయ్య మాదిగ, వలిగొండ సత్యనారాయణ మాదిగ, పెరిక రాజు మాదిగ, హెచ్ స్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా అక్రమ ఇసుక రవాణా

●పట్టించుకోని అధికారులు

●అక్రమ ఇసుక రవాణాపై మొగుళ్లపల్లి సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతుల మండిపాటు

●అక్రమ ఇసుక రవాణాపై అధికారుల స్పందన కరువవడంతో రంగంలోకి దిగిన సర్పంచ్

●ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

●ట్రాక్టర్ యజమానులకు సర్పంచ్ హెచ్చరిక



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి ఆగస్ట్ 11(పీపుల్స్ న్యూస్)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రం పరిధిలోని పెద్దవాగు నుండి కొందరు ట్రాక్టర్ యజమానులు అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు స్వయంగా రంగంలోకి దిగి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారిపై మండిపడ్డారు. స్వయంగా వాగు వద్దకు వెళ్లి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ట్రాక్టర్ యజమానులకు కౌన్సిలింగ్ ఇచ్చి, హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణాపై సంబంధిత అధికారుల స్పందన కరువవడం ఎంతో బాధాకరమన్నారు. మొగుళ్లపల్లి మండలంలోని సమీప వాగుల నుండి ఎలాంటి పర్మిషన్ లేకుండా, రాత్రింబవళ్ళనే తేడా లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తూ..ఒకచోట డంపు చేసి, రాత్రిపూట పట్టణ ప్రాంతాలకు తరలిస్తూ..ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టడమే కాకుండా..లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారని బాధపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం సహజ వనరులను దోపిడీ చేసే వారిపై నిగా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అనేకమార్లు జిల్లా, మండల సర్వసభ్య సమావేశాలలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ట్రాక్టర్ యజమానులు పర్మిషన్ తీసుకొని ఇసుకను వాగుల పరిధిలోని మండలాలకు మాత్రమే తరలించాలని ఆదేశించి నప్పటికీ వారి మాట పెడచెవిన పెట్టడం వెనుక అధికారుల ప్రమేయం ఉందని మేధావులు, ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.

## డ్రగ్స్ , గంజాయి పై ఉక్కు పాదం

**యువత డ్రగ్స్ కి దూరంగా ఉండాలి : భూపతి రాయదుర్గం ఎస్ హెచ్ ఓ..**

**డ్రగ్స్ విక్రయం.. ముగ్గురు అరెస్ట్.**

**సైబరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో ఆగస్టు 11 (పీపుల్స్ న్యూస్)**

డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తితో పాటు కొనుగోలు చేసేందుకు వచ్చిన మరో ఇద్దరు వినియోగదారులను ఎస్ఓటీ నార్సింగి, రాయదుర్గం పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. ఈ ఘటన ఆగస్టు 10న మధురానగర్‌లోని పోచమ్మ ఆలయం సమీపంలో చోటుచేసుకుంది. మంగళవారం రాయదుర్గం పోలీస్ స్టేషన్ లో నిందితులను మీడియా ముందు హాజరు పరిచారు. రాయదుర్గం ఎస్ హెచ్ ఓ భూపతి తెలిపిన వివరాల ప్రకారం.. ఓ ముఠా నిషేధిత డ్రగ్స్ ను సరఫరా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందినది ఈ మేరకు ఎస్ఓటీ నార్సింగి, రాయదుర్గం పోలీసులు



సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో బీహార్‌కు చెందిన హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్ కృష్ణ కుమార్ (23)ను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద ఉన్న నీలిరంగు సఫారీ బ్యాగ్‌ను తనిఖీ చేయగా 2.8 కిలోల ఎండు గంజాయి, 6 గ్రాముల హెరాయిన్ లభించినట్లు పోలీసులు తెలిపారు. అదే సమయంలో గంజాయి కొనుగోలు చేసేందుకు అక్కడికి వచ్చిన బీహార్‌కు చెందిన కార్మికులు రోషన్ (30), అభిషేక్ కుమార్ (22)లను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరికి నిర్వహించిన మూత్ర పరీక్షల్లో డ్రగ్స్ వినియోగించినట్లు నిర్ధారణ అయింది. అరెస్టయిన ముగ్గురు నిందితులను ఆగస్టు 11న కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం వారిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించింది. కాగా, ఈ వ్యవహారంలో కృష్ణ కుమార్‌కు డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు అనుమానిస్తున్న బీహార్‌కు చెందిన బంటి కుమార్, అమర్ కుమార్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వారిని గుర్తించి అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ సందర్భంగా రాయదుర్గం ఎస్ హెచ్ ఓ భూపతి మాట్లాడుతూ... ఎవరైనా నిషేధిత డ్రగ్స్, లేదా గంజాయి వంటి మత్తు పదార్థాలను విక్రయించిన, లేదా వినియోగించిన తమ దృష్టికి వస్తే తప్పనిసరిగా కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని హెచ్చరించారు. డ్రగ్స్ గంజాయి బారిన పడితే జీవితాలు తారు మారవుతాయని, వారిని నమ్ముకున్న తల్లిదండ్రులు ఇబ్బందులు పడే అవకాశం ఉందని ఆయన యువతను ఉద్దేశించి మాట్లాడారు.

# ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం

●మొగుళ్ళపల్లి ఎస్ఐ ముప్పు సురేష్

●సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన సర్పంచ్ క్యాతరాజు కవిత-లింగమూర్తి దంపతులు, గ్రామస్తులపై ఎస్ఐ ప్రశంసలు



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి ఆగస్ట్ 11(పీపుల్స్ న్యూస్)**

ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, నేరాలను కట్టడి చేయడంలో సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని మొగుళ్లపల్లి ఎస్ఐ ముప్పు సురేష్ అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని అంకుశాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ క్యాతరాజు కవిత-లింగమూర్తి దంపతులు గ్రామంలోని వ్యాపారస్తులు, ప్రజల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎస్ఐ ముప్పు సురేష్ గ్రామ ప్రజల అనందోత్సవాల మధ్య ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, నేరాలను అదుపు చేయడమే కాకుండా, దొంగతనాలు జరగకుండా, యువత చెడు మార్గాల వైపు పయనించకుండా, నిషేధిత గంజాయి, డ్రగ్స్ వంటి పదార్థాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గ్రామంలో నేరాలు చేసే నేరస్తులను సీసీ కెమెరాల ద్వారా క్షణంలో పట్టుకోవచ్చన్నారు. నేరాల నియంత్రణకు మొగుళ్లపల్లి పోలీసులు ఇచ్చిన పిలుపుమేరకు సీసీ కెమెరాలను ఏర్పాటుకు ముందుకు వచ్చిన సర్పంచ్ క్యాతరాజు కవిత-లింగమూర్తి దంపతులకు వ్యాపారస్తులకు, ప్రజలకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గజ్జి కుమారస్వామి యాదవ్, పంచాయతీ పాలకవర్గం, పోలీసులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఫోటోగ్రఫీ పోటీలో ఓరుగల్లు ఫోటో జర్నలిస్టులకు బెస్ట్ అచీవ్‌మెంట్ అవార్డులు






**వరంగల్,ఆగస్టు 11** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో ఓరుగల్లు ప్రాంతానికి చెందిన ఇద్దరు ఫోటో జర్నలిస్టులు వీరగోని హరీష్, మెరుగు ప్రతాప్లు ప్రతిష్టాత్మకమైన బెస్ట్ అచీవ్‌మెంట్ అవార్డులు అందుకున్నారు.జాతీయ స్థాయిలో నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీల్లో తమ ప్రతిభను చాటుతూ ఈ అవార్డులను సాధించడం పట్ల ఫోటో జర్నలిస్టులలో హర్షం వ్యక్తమవుతోంది. ఆంధ్రజ్యోతి దినపత్రికలో హనుమకొండలో డిప్యూటీ చీఫ్ ఫోటో జర్నలిస్టుగా పనిచేస్తున్న వీరగోని హరీష్, నమస్తే తెలంగాణ దినపత్రికలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఫోటో జర్నలిస్టుగా పనిచేస్తున్న మెరుగు ప్రతాప్ ఈ అవార్డులకు ఎంపికయ్యారు.వార్తా ప్రపంచంలో ఫోటోకు ఉన్న ప్రాధాన్యతను తమ కెమెరా కళ్లతో చాటుతూ, సామాజిక, సాంస్కృతిక, ప్రజా జీవనానికి సంబంధించిన అనేక కీలక ఘట్టాలను చిత్రీకరిస్తూ జర్నలిజంలో తమదైన ముద్ర వేసుకున్న వీరిద్దరికి జాతీయ స్థాయి గుర్తింపు లభించడం అభినందనీయమని తోటి జర్నలిస్టులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఫోటో జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టులు, వివిధ పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాల నాయకులు హరీష్, ప్రతాప్‌లను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.కెమెరా కంటితో సమాజాన్ని ఆవిష్కరిస్తూ.. ఓరుగల్లుకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన హరీష్, ప్రతాప్‌లకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలులో ప్రతి అంశంపై చర్యలు తీసుకుని నివేదిక ఇవ్వాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- బాధితులకు పరిహారం విడుదలలో జాప్యం చేయొద్దు
- సివిల్ రైట్స్ డేలో అట్రాసిటీ చట్టంపై విస్తృత అవగాహన కల్పించాలి
- కేసుల దర్యాప్తు, కోర్టు కేసుల ఫాలో అప్ పై ప్రత్యేక దృష్టి సారించాలి
- కలెక్టరేట్ లో జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సమావేశం





**ఖమ్మం/ఆగస్టు11/(పీపుల్స్ న్యూస్)**
ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలుకు సంబంధించి జిల్లా, మండల, గ్రామ స్థాయిలో గుర్తించిన ప్రతి సమస్యను పరిష్కరించి, తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ కమీషనర్ సునీల్ దత్‌తో కలిసి జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు తీరుపై ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయిలో సమీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు ప్రస్తావించిన ప్రతి అంశంపై సంబంధిత అధికారులు తప్పనిసరిగా చర్యలు తీసుకుని యాక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పించాలని స్పష్టం చేశారు.ప్రతి నెల మండల స్థాయిలో నిర్వహించే సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. తహసీల్దార్లు, పోలీస్ అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాలను నిర్వహించాలని, ప్రతి మండలంలో కనీసం 100 మంది పాల్గొనేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ గుర్తింపు కార్డులు కేవలం సభ్యుల గుర్తింపు కోసం మాత్రమేనని, ఎలాంటి ప్రోటోకాల్ లేదా ప్రాధాన్యత కల్పించేందుకు కాదని స్పష్టం చేశారు. కమిటీ సభ్యులు సివిల్ రైట్స్ డే కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించాలని సూచించారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన పరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన వెంటనే అర్హులైన బాధితులకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిహారం వెంటనే విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పోలీసుల విచారణ పూర్తై నివేదిక అందిన తర్వాత ఏ ఫైలును పెండింగ్‌లో ఉంచరాదని, పరిహారం ఫైళ్లను ప్రాధాన్యత ప్రాతిపదికన వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు.

సిపి సునీల్ దత్ మాట్లాడుతూ 2026 సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం క్రింద 62 ఫిర్యాదులు అందాయని తెలిపారు. విచారణ అనంతరం 9 ఫిర్యాదులు తప్పుడు ఫిర్యాదులుగా తేలాయని, 53 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టానికి సంబంధించిన కేసుల్లో ఛార్జ్‌షీట్ దాఖలు చేసి, కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి, బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయలక్ష్మి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఎస్సీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, ఎస్సీ కార్పొరేషన్ ఇడి ముజాహిద్, డిఆర్డిఓ శ్రీరామ్, డిఎంహెచ్ఓ డాక్టర్ రామారావు, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, డి.డబ్ల్యు.ఓ, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస రావు, సంబంధిత కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

# తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారులకు గుర్తింపు, గౌరవం, సంక్షేమం కల్పించాలి

- ఎమ్మెల్సీ కోదండరామ్‌కు ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యమ నాయకుల వినతి





**హైదరాబాద్, ఆగస్టు 11:**
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన తొలి, మలి దశ ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు ప్రభుత్వం తగిన గుర్తింపు, గౌరవం కల్పించడంతో పాటు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమ నాయకులు కోరారు.ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యుడు ఎమ్మెల్సీ కోదండరామ్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ జీవితాలను, సమయాన్ని, కుటుంబాలను సైతం త్యాగం చేసి ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

**ఉద్యమకారుల సేవలకు గుర్తింపు ఇవ్వాలి**

ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ రావు అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. అమరవీరుల ఆశయ సాధనే ప్రతి తెలంగాణ బిడ్డ లక్ష్యంగా ఉండాలని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఉద్యమంలో కీలకంగా పాల్గొన్న తొలి, మలి దశ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సమగ్ర విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమకారుల సేవలను గుర్తించి వారికి తగిన గౌరవం కల్పించడంతో పాటు వారి కుటుంబాల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

**ఉద్యమకారుల హక్కులను పరిరక్షించాలి**

కో–కన్వీనర్ రేపల్లె శ్రీనాథ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన మలి దశ ఉద్యమకారుల హక్కులను ప్రభుత్వం పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు గుర్తింపు, గౌరవం, సంక్షేమ పథకాలు కల్పించి వారి హక్కులకు రక్షణ కల్పించాలని కోరారు.ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి వివరాలను పారదర్శకంగా నమోదు చేసి, అర్హులైన ఉద్యమకారులను గుర్తించే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారుల గుర్తింపు విషయంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా, ఉద్యమంలో ప్రతి ఒక్కరి పాత్రను పరిగణనలోకి తీసుకుని న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మలి దశ ఉద్యమ నాయకులు చీఫ్ అడ్వైజర్ మట రాజశేఖర్ రెడ్డి, అడ్వై జర్ రషీద్‌తో పాటు పలువురు ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 8న హైదరాబాద్ లో జరిగే మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభను జయప్రదం చేయండి

**- వంగూరి ఆనందరావు మాదిగ ఎం.ఆర్పి యస్ ,ఎం.యస్పి. వరంగల్ జిల్లా ఇన్చార్జ్**





**వరంగల్ /ఖమ్మం/ఆగస్టు11(పీపుల్స్ న్యూస్ )**
ఈరోజు SR ఒకేషనల్ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశాన్ని మీఖీ వరంగల్ జిల్లా కో ఇంచార్జ్ చింతం సిద్దు మాదిగ సమన్వయం చేసి, సమావేశానికి అధ్యక్షత వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా యం.ఆర్.పి. యస్. ,ఎంయస్ పి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ వంగూరి ఆనంద్ రావు మాదిగ గారు అలాగే విశిష్ట అతిథి మీఖా మాజీ జిల్లా అధ్యక్షులు కళ్లపెల్లి ప్రణయ్ కుమార్ మాదిగ గారు పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. వంగూరి ఆనందం మాదిగ మాట్లాడుతూ " పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహించడం జరిగిందని, మంద కృష్ణ మాదిగ గారు పేరుకే మాదిగ కులానికి చెందిన వారని కానీ ఆయన పోరాటాలు సబ్బండ కులాల కోసం చేశాడని, ఆరోగ్యశ్రీ పథకం కోసం, పేద వర్గాలకు పెన్షన్ల కోసం, రేషన్ కోట బియ్యం పెంపు కోసం పోరాటాలు చెయ్యడం జరిగిందని వివరించడం జరిగింది. ఇవన్నీ పేద వర్గాల కోసం చేసిన పోరాటాలు అని వాటి ఫలితాలు కూడా సాధించామని, ఇప్పుడు ఆ ఫలితాలను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పేద అగ్రకుల సమాజం అనుభవిస్తున్నాయని తెలియచేయడం జరిగింది.సమావేశం అనంతరం మీఖీ నూతన కాలేజ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది

అధ్యక్షులు : జు. వికాస్మా మాదిగ
అధికార ప్రతినిధి: ా. సాత్విక్ మాదిగ
ప్రధాన కార్యదర్శి : దీ. మున్నా మాదిగ
ఉపాధ్యక్షులు : న.ప్రణీత్ మాదిగ
ఉపాధ్యక్షులు : ఎష్ట. సంజయ్ మాదిగ
శ్రీహరిషిత్ మాదిగ చరణ్ మాదిగ
పి శివశంకర్ మాదిగ
జే . చందు మాదిగ
మహిళా విభాగం
అధ్యక్షురాలు: వీ. సిరివల్లిక మదిగా
అధికార ప్రతినిధి : వీ. రేష్మిక మదిగా కొమ్ముప్రణీత మాదిగ

ఈ సమావేశంలో తగితగులు పాల్గొనడం జరిగింది.
చింతం సిద్దు మాదిగ
మీఖీ వరంగల్ జిల్లా కో ఇన్చార్జ్
7386597905

# అంబేద్కర్ కాలనీ వద్ద బస్సులు ఆపాలి

**లాలుగడి మలక్పేట్, ఆగస్టు 11**
మేడ్చల్ నియోజకవర్గం అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలో నిమలక్పేట్ అంబేద్కర్ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న ఆర్టీసీ బస్సుల సమస్యను పరిష్కరించాలని కోరుతూ కౌన్సిలర్ గణేష్ ఆధ్వర్యంలో కాలనీవాసులు మంగళవారం హకీంపేట్ డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.గత జూలై 20, 2026న అంబేద్కర్ కాలనీ రిక్వెస్ట్ స్టాప్ వద్ద ఆర్టీసీ బస్సులు నిలపడం లేదని డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు. అప్పట్లో డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించినప్పటికీ, బస్సులు నిలపడం విషయంలో సమస్య కొనసాగుతూనే ఉందని కాలనీవాసులు వివరించారు.అంబేద్కర్ కాలనీ వద్ద బస్సులు నిలపకపోవడంతో విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని



తెలిపారు. అంతేకాకుండా బస్సులు ఆపాలని కోరుతున్న ప్రయాణికులతో కొంతమంది డ్రైవర్లు, కండక్టర్లు దురుసుగా మాట్లాడుతున్నారని డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. కాలనీ వాసుల సమస్యలను సావధానంగా విన్న డిపో మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ, ఇకపై అంబేద్కర్ కాలనీ రిక్వెస్ట్ స్టాప్ వద్ద బస్సులు నిలిపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రయాణికులతో దురుసుగా ప్రవర్తించే డ్రైవర్లు, కండక్టర్లపై కూడా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, డిపో మేనేజర్ ఇచ్చిన హామీని అమలు చేసి అంబేద్కర్ కాలనీ ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపరచాలని కోరారు. ప్రజా రవాణా సేవలు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల సమస్యపై స్పందించి సానుకూలంగా హామీ ఇచ్చిన హకీంపేట్ డిపో మేనేజర్‌కు కౌన్సిలర్ గణేష్, అంబేద్కర్ కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదగిరి, బాలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈల బలోపేతానికి కొత్త చట్ట సవరణలు

**- సి. శివ శేషగిరి రావు**





**బాలానగర్ ఆగస్టు 12 ( పీపుల్స్ న్యూస్)** సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి చట్టం--రెండువేల ఇరవై ఆరు సవరణ బిల్లుకు లోక్‌సభ ఆగస్టు ఏడో తేదీన ఆమోదం తెలిపింది. అంతకుముందు ఆగస్టు మూడో తేదీన రాజ్యసభ బిల్లును ఆమోదించింది. రెండువేల ఆరులో అమల్లోకి వచ్చిన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి చట్టానికి ఇరవై ఏళ్లు పూర్తైన నేపథ్యంలో ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా ఈ సవరణలు చేపట్టారు. మీడియాతో మాట్లాడుతూ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి కార్యాలయ సంయుక్త సంచాలకులు సి. శివ శేషగిరి రావు మాట్లాడుతూ, ఈ రంగానికి బలమైన చట్టపరమైన వ్యవస్థను కల్పించడం, వ్యాపార నిర్వహణను సులభతరం చేయడం, ఆలస్య చెల్లింపుల సమస్యలను పరిష్కరించడం, వివాదాలను వేగంగా పరిష్కరించడం వంటి లక్ష్యాలతో చట్టంలో సవరణలు చేసినట్లు తెలిపారు. సవరించిన చట్టంలో పెట్టుబడి, వార్షిక వ్యాపార లావాదేవీల ఆధారంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంతో పాటు, ఉచితంగా స్వచ్ఛందంగా నమోదు చేసుకునే ఉద్యమ్ నమోదు వేదికకు శాశ్వత ప్రాతిపదిక కల్పించినట్లు చెప్పారు. సూక్ష్మ, చిన్న సంస్థలకు ఆలస్యమైన చెల్లింపుల సమస్య పరిష్కారానికి ఆన్‌లైన్ వివాద పరిష్కార విధానం, మధ్యవర్తిత్వం, మధ్యస్థ తీర్పు వంటి విధానాలను ప్రవేశపెట్టి, వాటికి నిర్దిష్ట కాలపరిమితులను నిర్ణయించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల నుంచి కొనుగోలు చేసిన వస్తువులు, సేవలకు సంబంధించిన బిల్లుల చెల్లింపులను వాణిజ్య బిల్లుల తగ్గింపు వేదిక ద్వారా నిర్వహించేలా నిబంధనలు తీసుకువచ్చినట్లు శివ శేషగిరి రావు వివరించారు. దీనివల్ల సంస్థలకు నగదు ప్రవాహం మెరుగుపడి, సకాలంలో చెల్లింపులు అందే అవకాశం ఉంటుందని అన్నారు. అదేవిధంగా సూక్ష్మ, చిన్న సంస్థల సౌకర్యార్థం సూక్ష్మ, చిన్న సంస్థల సదుపాయ మండళ్ల సంఖ్యను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. చిన్న సంస్థలకు సంబంధించిన వివాదాలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడంతో పాటు, కొన్ని నిబంధనలను నేరపరమైన శిక్షల పరిధి నుంచి తొలగించి, హెచ్చరికలు, దశలవారీగా పౌర జరిమానాలు విధించే విధానాన్ని తీసుకురావడం ద్వారా వ్యాపార నిర్వహణను మరింత సులభతరం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఉద్యమ్ వేదికలో నమోదైన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు రెండువేల ఇరవై మూడు ఏప్రిల్‌లో ఒక కోటి అరవై ఐదు లక్షల నుంచి ప్రస్తుతం తొమ్మిది కోట్ల పదహారు లక్షలకు పెరిగాయని శివ శేషగిరి రావు తెలిపారు. ఈ రంగం నలభై కోట్లకు పైగా ప్రజలకు ఉపాధి కల్పిస్తూ భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తోందన్నారు. వికసిత్ భారత్--రెండువేల నలభై ఏడు లక్ష్య సాధనలో బలమైన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు దశ్రత్, ఎన్. సుమతి, గుళషన్ సింగ్ బిస్ట్, గురుస్వామి, నవీన్ కుమార్, దినేష్ కుమార్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన సర్పంచ్ల ఫోరం





**తుర్కపల్లి, ఆగస్టు 11** తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన సాక్షి జర్నలిస్టు దుగ్యాల రవికుమార్ మరణించడంతో ఆయన కుటుంబానికి 40 వేల రూపాయలు, ప్రజాతంత్ర జర్నలిస్టు ముత్రాజుపల్లి చంద్రం ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు, పిఏసిఎస్ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వాడ భాస్కర్ రెడ్డి, సర్పంచులు సోమోల వెంకటేష్, బొత్త రాములు, ధూప్ సింగ్ నాయక్ ,రాజారాం నాయక్, సీతారాజు, సుధాకర్ నాయక్, సంతోష్ రెడ్డి, గుండా సిద్ధులు, సతీష్ కుమార్, సోన్నాయిల రఘు, రజిని సురేందర్ నాయక్, కర్రె మాధవి కరుణాకర్ గౌడ్, జేరుపోతుల కరుణాకర్, దొంకన రేణుక వెంకటేష్, పాంగల పవనిత బాలకృష్ణ ,పిఏసిఎస్ డైరెక్టర్లు గుగులోతు హనుమంతు నాయక్, పల్లె పహాడ్ ఉపసర్పంచ్, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక..



**చిట్యాల,ఆగస్టు 11** చిట్యాల మండలం చిన్న కాపర్తి లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పొలిమేర దశరథ అధ్యక్షతన గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షులుగా వలిగొండ సురేష్ మాదిగ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు మేడి శంకర్ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ రానున్న రోజుల్లో నిర్వహించే మరో ఉద్యమానికి మాదిగలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ రాష్ట్రంలో అధిక సంఖ్యలో ఉన్న మాదిగలు అసమానతలకు అవమానాలకు అణిచివేతకు వివక్షతకు ఇంకా గురవుతూనే ఉన్నారని కావున అసమానతలులేని, వివక్షత లేని సమాజాన్ని నిర్మించడం కోసం జరుపబోయే పోరాటంలో మాదిగలందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు ఎర్రసాని గోపాల్ మాదిగ, మేడి కృష్ణ మాదిగ, మంకాల శ్రీను మాదిగ, వలిగొండ రామచందర్ మాదిగ, పెరిక ఈశ్వరయ్య మాదిగ, పెరుక సోమయ్య మాదిగ, వలిగొండ సత్యనారాయణ మాదిగ, పెరిక రాజు మాదిగ, హెచ్ స్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# అంకె అంకెలుగా బొద్దంకుల స్ఫూర్తి..

దేశంలో పరీక్షల లీకేజీలు – నిరుద్యోగుల ఆందోళనలు, కేంద్ర ప్రభుత్వ వైఖరి... ఇవన్నీ ఒక సైడ్ పెడితే.... దేశంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించడం లేదా ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశం పొందడం అనేది కోట్ల మంది యువతకు ఆశయం. దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులు, నిరుద్యోగులు ఏండ్ల గా కష్టపడి జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. అయితే, ఇటీవల కాలంలో వరుసగా వెలుగుచూస్తున్న ప్రశ్నపత్రాల లీకేజీలు, పరీక్షల రద్దులు, ఏజెన్సీల అక్రమాలు దేశంలోని యువత భవిష్యత్తును తీవ్రమైన అంధకారంలోకి నెట్టివేస్తున్నాయి. ఉద్యోగ నోటిఫికేషన్ కంటే నిరుద్యోగ పోరాటానికే ముందు ఉండాల్సిన పరిస్థితి. మొన్న కాక్రోచ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన తెలిపి ఓ కేంద్ర మంత్రి రాజీనామా వరకు నిరుద్యోగ నిప్పు అరలేదు.... చివరకు నిరుద్యోగులకు ధర్నాలు చేయడమే ఉద్యోగాలుగా మారిందేమో మళ్లీ అదే స్ఫూర్తితో ఆగస్టు నెల స్వాతంత్ర ఎజెండా పండుగ చేయాల్సిన యువత.. స్వతంత్ర ఉద్యోగ సమరయోధ పోరుకు పూనుకున్నారు..ఝార్ఖండ్‌లో ప్రధానంగా పోటీ పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీకేజీలకు నిరసనగా అసెంబ్లీ ముట్టడికి యువత పిలుపునిచ్చింది. ?ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (JPSC), స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (JSSC) నిర్వహించిన పోటీ పరీక్షల్లో అక్రమాలకు వ్యతిరేకంగా, సమగ్ర సంస్కరణలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు చేపట్టిన నిరసనలు తీవ్రరూపం దాల్చాయి. నిరుద్యోగ యువత, విద్యార్థులు రాంచీలో అసెంబ్లీ ముట్టడికి ర్యాలీగా బయలుదేరి ?పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను నెట్టుకుని ముందుకు పోయింద్రు... దీంతో పోలీసులు జల ఫిరంగులు (వాటర్ కెనాన్లు) ప్రయోగించిండ్రు. ?పలువురిపై లాఠీచార్జ్ జేసిండ్రు.... అయితే ప్రిలిమినరీ పరీక్షల ప్రశ్నపత్రాల లీక్ ఆరోపణల నేపథ్యంలో ఒత్తిడికి లోనైన భోజా కి చెందిన ముగ్గురు సభ్యులు తమ పదవులకు రాజీనామా చేశారు. ?రాజీనామా చేసిన సభ్యులతో సహా ప్రధాన నిందితులను నేటి నుంచి సిబిఐ అధికారులు విచారించనున్నారు. ఈ కేసులో ఇప్పటికే 19 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ?పరీక్షల వ్యవస్థలో సంస్కరణలు, కేసును సీబీఐ అప్పగించాలనే ప్రధాన డిమాండ్లపై హేమంత్ సోరెన్ ప్రభుత్వం విద్యార్థి ప్రతినిధులతో నిరంతరం చర్చలు జరుపుతోంది.?ప్రభుత్వ స్పందనలో కొన్ని అంశాలపై సానుకూలత ఉన్నప్పటికీ, సీబీఐ విచారణపై స్పష్టమైన హామీ రాకపోవడంతో నిరసనలు కొనసాగుతు న్నాయి.నిజంగా ?జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష (NEET-UG), UGC-NET, SSC.. వివిధ రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో లీకేజీ వ్యవహారాలు దేశవ్యాప్తంగా తీవ్ర కలకలాన్ని రేపాయి. పరీక్షల రద్దు, జాప్యాల వల్ల నిరుద్యోగులు తీవ్ర మానసిక ఆందోళనకు, ఆర్థిక భారానికి గురవుతున్నారు. పరీక్షలు ఏళ్ల తరబడి వాయిదా పడటం వల్ల చాలామంది అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితి ముగిసిపోయే ప్రమాదం ఏర్పడుతోంది. పేద, దిగువ మధ్యతరగతి నుంచి విద్యార్థులు కోచింగ్ సెంటర్లు, హాస్టళ్ల కోసం రూ. లక్షలు అప్పులు చేసి వెచ్చిస్తున్నారు. రాత్రింబవళ్లు కష్టపడి చదివిన నిజాయితీపరులైన అభ్యర్థుల కంటే, కోట్లాది రూపాయలు చెల్లించి పేపర్లు కొనుగోలు చేసిన వ్యక్తులు ముందుండటం వల్ల వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తోంది. ?ఈ అన్యాయానికి వ్యతిరేకంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ మొదలుకొని వివిధ రాష్ట్ర రాజధానుల వరకు విద్యార్థులు, యువజన సంఘాలు వీధుల్లోకి వచ్చి భారీ ఆందోళనలు చేపట్టారు. స్వతంత్ర తనిఖీ సంస్థలతో (ఐడీ×) విచారణ జరిపించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. జడ్జ్ నుంచి జార్ఖండ్ వరకు...??లీకేజీల వివాదం తీవ్రరూపం దాల్చడంతో కేంద్రంపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. ఈ సంక్షోభాన్ని నివారించడానికి కేంద్ర ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన చర్యలు చేపట్టింది ?పరీక్షల అక్రమాల నిరోధక చట్టం (గాబ్ఎక్రీఅచి, జాఖుఎిఅఖ్అఈఈం ఎాచ్, 2024) పోటీ పరీక్షల్లో లీకేజీలు, మాల్ ప్రాక్టీసును అరికట్టడానికి కేంద్రం 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫేర్ మీన్స్) యాక్ట్'ను తీసుకువచ్చింది. ఈ చట్టం ప్రకారం లీకేజీ నేరాలకు పాల్పడేవారికి 5 నుండి 10 ఏండ్ల జైలు శిక్ష, రూ. కోటి వరకు జరిమానా విధించే కఠిన నిబంధనలను చేర్చారు. లీకేజీ వెనుక ఉన్న ముఠాలను, మధ్యవర్తులను బట్టబయలు చేసేందుకు సిబిఐ (CBI) విచారణకు ఆదేశించింది. పరీక్షలు నిర్వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA) పనితీరుపై ఉన్నత స్థాయి నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి, సాంకేతిక భద్రతాపరమైన మార్పులను వేగవంతం చేస్తోంది.ఎన్నో ఏండ్లుగా ఇలాంటి లీకేజీలు జరుగుతున్నాయి... నిరుద్యోగుల గోసను పట్టించుకోకుండా కేంద్రం ముందుకెళ్లే ప్రయత్నమే చేసింది. ఇప్పుడు నిరుద్యోగుల తీవ్రతను చూసి వేగవంతమైన చర్యలు తీసుకుంటుంది. కానీ ఫలితం మాత్రం అసంతృప్తినే మిగిలించుకుంటుంది... ?ప్రభుత్వ చట్టాలు తెచ్చినప్పటికీ, ఆరంభంలో సమస్య తీవ్రతను తగ్గించి చూపడానికి ప్రయత్నం చడంపై విద్యార్థి లోకం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ముందస్తు భద్రతా చర్యలు లేకపోవడం, పరీక్షా నిర్వహణ ఏజెన్సీలు జవాబుదారీతనం కొరవడటం ప్రధాన లోపాలుగా కనిపిస్తున్నాయి. అలాగే, శాంతియుతంగా నిరసన తెలిపే విద్యార్థులపై లాఠీఛార్జీలు, నిర్బంధాలు విమర్శలకు దారితీసింది. ?లీకేజీల వ్యవస్థను అరికట్టడం అనేది కేవలం ఒక చట్టంతో ముగిసేది కాదు. ఎండ్-టు-ఎండ్ డిజిటల్ ఎన్‌క్రిప్షన్, కంప్యూటర్ ఆధారిత పరీక్ష (జిఓ) విధానాన్ని బలోపేతం చేయడం, పరీక్షల నిర్వహణలో పారదర్శకతను పెంచడం చాలా అవసరం. దేశ భవిష్యత్తు వెన్నుముక లాంటి యువత ఆశలను కాపాడటం... ప్రజాస్వామ్య వ్యవస్థల పట్ల నమ్మకాన్ని పునరుద్ధరించడం కేంద్ర ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత. భవిష్యత్తులోనూ ఈ బాధ్యత ప్రాధాన్యత తగ్గితే ప్రజాస్వామ్య వ్యవస్థ కూలిపోయే ప్రమాదం ఉంది.

**పట్ల. హరి ప్రసాద్, జర్నలిస్ట్**
**ఫోన్: 8790 84 3009**

## మానవ అక్రమ రవాణాను నిర్మూలిద్దాం: మండల విద్యాధికారి గజ్జేల కనకరాజు.

**- ఆడపిల్లలను ప్రోత్సహించి ఉన్నతంగా చదివించాలి.**





**దౌల్తాబాద్ ఆగస్టు 11** మానవ అక్రమ రవాణా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మండల విద్యాధికారి గజ్జేల కనకరాజు పిలుపునిచ్చారు. దౌల్తాబాద్ మండలం తిర్మలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా మహిళా సాధికారత, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా నిరోధక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ కనకరాజు పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా సమాజాన్ని పట్టిపీడిస్తున్న అత్యంత దౌర్భాగ్యకరమైన సమస్య అన్నారు. ఆధునిక సమాజంలో ఆడ, మగ ఇద్దరూ సమానమేనని, ప్రభుత్వాలు ఇద్దరికీ సమాన అవకాశాలు కల్పిస్తున్నాయని తెలిపారు. ఆడపిల్లలను బాగా చదివించి, అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు. దేశ ప్రథమ పౌరురాలిగా మహిళ ఉండటం నేటి సమాజానికి ఆదర్శమన్నారు. ప్రతి ఆడపిల్లకు అండగా నిలిచి, మానవ అక్రమ రవాణాను నిర్మూలించేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక అక్షరాస్యత విభాగం నాగరాజు, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, నగేష్, వసుంధర, మహేశ్వరి, రజిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మహిళా కూలీలు మృతి - మరో ముగ్గురి పరిస్థితి విషమం



**సంగారెడ్డి** సంగారెడ్డి జిల్లాలో జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఏడుగురు మృతి చెందారు. జహీరాబాద్ మండలం సత్వార్ వద్ద ఆటోను ట్యాంకర్ ఢీకొట్టడంతో ఐదుగురు మృతి చెందారు. మరో ఆరుగురికి తీవ్రగాయాలయ్యాయి. గాయపడినవారిలో మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను జహీరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.మృతులు కర్ణాటకలోని బీదర్ జిల్లా రాజగిరికి చెందిన వ్యవసాయ మహిళా కూలీలుగా గుర్తించారు. ప్రమాద సమయంలో ఆటోలో డ్రైవర్ సహా మొత్తం 12 మంది ఉన్నారు. ప్రమాద సమయంలో ఆటో డ్రైవర్‌తో పాటు 11 మంది మహిళా కూలీలు ఉన్నారు. ప్రతిరోజు కూలి పని కోసం జహీరాబాద్ పరిసర ప్రాంతాలకు వస్తుంటారని స్థానికులు తెలిపారు. జహీరాబాద్‌లో కూలి పనులకు వచ్చి తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.పత్తి కలుపుతీతకు వచ్చిన మహిళలు : మృతులు రేఖ, శ్రీదేవి, కవిత, రేష్మా, ఆటో డ్రైవర్ దేవదాస్‌గా గుర్తించారు. నిర్మల, నిఖిత, తుల్జమ్మ, చంద్రకళ, రాధిక, శిల్ప, శోభ గాయపడ్డారు. బాధితులు కర్ణాటకలోని బీదర్ జిల్లా రాజగిరికి చెందిన మహిళా కూలీలుగా గుర్తించారు. కూలి పని కోసం కర్ణాటక నుంచి తెలంగాణకు వచ్చారు. మునిపల్లి మండలంలోని బూదేరలో పత్తి కలుపుతీతకు మహిళా కూలీలు వచ్చారు. రోజులాగే వచ్చి పనిముగించుకుని తిరిగివెళ్తుండగా రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం సత్వార్ గ్రామ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు.మరో ఘటనలో ఇద్దరు మృతి : మరో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. కోహీర్ మండలం వెంకటాపూర్ కూడలి సమీపంలో 65వ నంబరు జాతీయ రహదారిపై ఓ కారు రోడ్డు డివైడర్ పైనుంచి అవతల వైపు ఎగిరి పడింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందారు. నాలుగు వాహనాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

## ఆటో కార్మికులకు బట్టల పంపిణీ




**రాజపేట, ఆగస్టు 11** రాజపేట మండలం బొందుగుల గ్రామం లో బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత జన్మదిన సందర్భంగా ఆటో కార్మికులకు మంగళవారం బట్టల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు, గ్రామస్తులు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# అదనపు బస్సులు లేక పెబ్బేరు బస్టాండ్ లో జనసంద్రం



**పెబ్బేరు, 11 ఆగస్టు** గత మూడు రోజుల వరస సెలవులు ముగియడంతో పెబ్బేరు బస్టాండ్ రణరంగంగా మారింది. ఉద్యోగులు, విద్యార్థులు,కూలీలు సోమవారం ఉదయం నుంచే స్వస్థలాలకు వెళ్లేందుకు బస్టాండ్ కు పోటెత్తారు.కానీ వచ్చిన ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ప్లాట్ ఫామ్ ల వద్ద జనసంద్రంగా మారింది. వచ్చిన ప్రతి బస్సు కాలికి సైతం చోటు లేకుండా కిక్కిరిసి వెళ్తోంది. మహిళలు,వృద్ధులు,చిన్న పిల్లలతో వచ్చిన వారు బస్సుల కొరకు గంటల తరబడి వేచి అవస్థలు పడ్డారు.సెలవులు ఉన్నాయని ముందే తెలుసు కదా. అయినా అధికారులు అదనపు బస్సులు ఏర్పాటు చేయలేదని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దశాబ్దాల మురుగు సమస్యకు చెక్: మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్



**పెబ్బేరు, 12 ఆగస్టు**
ఆధునిక సివరేజ్ వ్యవస్థ ఏర్పాటు కోసం రూ.9.20 కోట్ల నిధులు మంజూరు చేయడంపై మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మంగళవారం హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దశాబ్దాలుగా పెబ్బేరు ప్రజలు ఎదుర్కొంటున్న మురుగునీటి సమస్యకు ఇప్పుడు శాశ్వత పరిష్కారం దొరికిందని, ఇదంతా సీఎం,ఎమ్మెల్యే చిత్తశుద్ధి వల్లే సాధ్యమైందన్నారు.పెబ్బేరు అభివృద్ధే మా లక్ష్యం. ప్రజా సంక్షేమే మా ధ్యేయంగా పనిచేస్తున్నామని చైర్మన్ పునరుద్ఘాటించారు.

# ప్రజా సమస్యలపై గ్రామ సభ




**కంది, 11 ఆగష్టు**
సంగారెడ్డి జిల్లా కంది మండలం ఎర్దనూర్ గ్రామంలో సర్పంచ్ పంబాల జ్యోతి దుర్గా ప్రసాద్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు . ఈ సమావేశంలో పలు గ్రామ సమస్యలలు ప్రజలు సర్పంచ్ దృష్టికి తేవడంతో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ మండల అధికారులు ఏఒ ఆసియా బబేగం, ఏఈ సునీల్ గారు పాల్గొని గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేయాలని, అధిక దిగుబడులు వచ్చే పంటలకే ప్రాధాన్యం ఇవ్వాలని, ఏలినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు ప్రత్యామ్నాయ పంటలో వైపు ముగ్గు చూపాలని సూచించడం జరిగింది.

# చట్టం మారింది.. కుబీర్ ఉపాధి బోర్డు ఎప్పుడు మారుతుంది?


**- అమల్లోకి వచ్చిన నూతన చట్టం..**


**- పాత బోర్డుతోనే కొనసాగుతున్న కార్యాలయం..**




**కుబీర్, 11 ఆగస్టు:** కుబీర్ మండల కేంద్రంలోని గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయ బోర్డును నూతన చట్టం ప్రకారం మార్చాలని స్థానికులు కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వం పాత ఎంజిఎన్ఆర్ఈజీఏ స్థానంలో (వీబీ జీ రామ్ జీ) చట్టాన్ని దేశవ్యాప్తంగా అధికారికంగా అమల్లోకి తెచ్చిన సంగతి తెలిసిందే. ఈ నూతన చట్టం ద్వారా గ్రామీణ కూలీలకు పని దినాలను 100 రోజుల నుండి 125 రోజులకు పెంచడం జరిగింది. అయితే ప్రస్తుతం స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో ఇంకా పాత పేరే కొనసాగుతుండటంతో నిరక్షరాస్యులైన కూలీలు నూతన మార్పులను తెలుసుకోలేక గందరగోళానికి గురవుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి కార్యాలయానికి నూతన చట్టం పేరుతో బోర్డును ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. అలాగే 125 రోజుల ఉపాధి కల్పనతో పాటు మారిన ఇతర నిబంధనలపై గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఈ నెల 18న నుండి కేబీఆర్ పార్క్ చుట్టూ వన్-వే ట్రాఫిక్ విధానం అమలు






**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 11 (పీపుల్స్ న్యూస్) :** కేబీఆర్ పార్క్ పరిసర కారిడార్‌లో 'హెచ్-సిటీ' ప్రాజెక్ట్ కింద కొనసాగుతున్న ఫ్లైఓవర్లు , అండర్‌పాస్‌ల నిర్మాణ పనుల దృష్ట్యా, హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఈ నెల 18నుండి కేబీఆర్ పార్క్ చుట్టూ వన్-వే ట్రాఫిక్ విధానాన్ని అమలు చేస్తున్నారు.ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణ పనుల కారణంగా, అందుబాటులో ఉన్న రహదారి విస్తీర్ణం తగ్గిపోయింది. ఈ పరిమిత స్థలంలోనే వాహనాల రాకపోకలు కొనసాగుతున్నాయి. ట్రాఫిక్ రద్దీ విపరీతంగా ఉండటం వల్ల, అందుబాటులో ఉన్న రోడ్డుపై ఇరువైపులా రాకపోకలు కొనసాగితే తీవ్రమైన ట్రాఫిక్ జామ్‌లు, ప్రయాణంలో జాప్యం , వాహనాల మధ్య ప్రమాదాలు (కాన్‌ఫ్లిక్ట్ పాయింట్లు) జరిగే అవకాశం ఉంది. ఈ ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడానికి మరియు ప్రయాణికుల సురక్షిత ప్రయాణాన్ని నిర్ధారించడానికి హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కేబీఆర్ పార్క్ చుట్టూ వన్-వే విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించారు.

రెండు పైలట్ ట్రయల్స్ నిర్వహణ

ఈ వన్-వే విధానాన్ని శాశ్వతంగా అమలు చేయడానికి ముందు, దీని సాధ్యాసాధ్యాలు మరియు నిర్వహణ అవసరాలను అంచనా వేయడానికి హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు రెండు ప్రయోగాత్మక (పైలట్) ట్రయల్స్‌ను నిర్వహించారు:

మొదటి ట్రయల్ ఏప్రిల్ 05న దాదాపు 3 గంటల పాటు నిర్వహించబడింది.రెండవ ట్రయల్: జూన్ 21న దాదాపు 6 గంటల పాటు నిర్వహించారు. ఈ రెండు ట్రయల్స్ సమయంలో ట్రాఫిక్ ప్రవాహం, జంక్షన్ల పనితీరు, లేన్ క్రమశిక్షణ, రద్దీ కేంద్రాలు మరియు వాహనదారుల రాకపోకలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ పరిశీలనలు , అనుభవాల ఆధారంగా అవసరమైన మార్పులు-చేర్పులు చేసి,ఈ నెల 18 నుండి వన్-వే ట్రాఫిక్ విధానాన్ని అధికారికంగా అమలు చేస్తున్నారు.

సజావుగా అమలు చేయడానికి చేసిన ఏర్పాట్లు

ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు అవసరమైన ప్రదేశాలలో సరైన లేన్ మార్కింగ్‌లు , లేన్ ఛేంజర్ల ఏర్పాటు , కీలకమైన కూడళ్లలో దిశానిర్దేశం చేసే బోర్డులు , ట్రాఫిక్ సైన్ బోర్డుల ఏర్పాటు, వాహనదారులకు మార్గనిర్దేశం , సహాయం అందించడానికి ముఖ్యమైన ప్రదేశాలలో 24 గంటలూ (24ఇ7) ట్రాఫిక్ పోలీసు సిబ్బంది నియామకం.

ప్రయాణికులు తమ ప్రయాణాన్ని సులభంగా ప్లాన్ చేసుకునేందుకు గూగుల్ మ్యాప్స్ / నావిగేషన్ రూట్లలో అవసరమైన మార్పుల ప్రక్రియ. ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ / సీసీటీవీ నెట్‌వర్క్ ద్వారా నిరంతర పర్యవేక్షణ, ట్రాఫిక్ ప్రవాహం , రద్దీని ఎప్పటికప్పుడు అంచనా వేయడానికి అనువైన ప్రదేశాలలో డ్రోన్ల ద్వారా రియల్-టైమ్ పర్యవేక్షణ.ప్రారంభ అమలు కాలంలో ట్రాఫిక్ పరిస్థితులను నిరంతరం సమీక్షించి, క్షేత్రస్థాయిలో అవసరమైన సర్దుబాట్లు చేశారు.

ప్రయాణికులు, సందర్శకులు ఃవాకర్లు చేయవలసినవి మరియు **చేయకూడనివి**

-ముందస్తు ప్రణాళిక: కొత్త వన్-వే ట్రాఫిక్ విధానాన్ని దృష్టిలో ఉంచుకుని మీ ప్రయాణాలను ముందుగానే ప్లాన్ చేసుకోండి.

-సూచనలు పాటించండి: లేన్ మార్కింగ్‌లు, దిశా సూచికలు మరియు విధుల్లో ఉన్న ట్రాఫిక్ పోలీసు సిబ్బంది ఇచ్చే సూచనలను కచ్చితంగా పాటించండి.

-ఎమర్జెన్సీ వాహనాలకు దారి ఇవ్వండి: విధుల్లో ఉన్న ట్రాఫిక్ సిబ్బంది సహకారంతో అంబులెన్సులు, ఫైర్ ఇంజిన్ల వంటి అత్యవసర వాహనాలు వెళ్ళడానికి లేన్-2 (ఝఅవ ××) ద్వారా ఆటంకం లేని మార్గాన్ని కల్పించండి.

-అధికారిక సూచనలను అనుసరించండి: కచ్చితమైన ట్రాఫిక్ అప్‌డేట్‌ల కోసం హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ అధికారిక సోషల్ ఖాతాలు మరియు నావిగేషన్ యాప్‌లను మాత్రమే చూడండి.

-బాధ్యతాయుతంగా పార్కింగ్ చేయండి (కేబీఆర్ పార్క్ వాకర్లు/సందర్శకుల కొరకు): వాహనాలను కేటాయించిన పార్కింగ్ ప్రాంతాల్లో మాత్రమే నిలపండి. ఉదయం మరియు సాయంత్రం రద్దీ సమయాల్లో సవరించిన ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించండి.

చేయకూడనివి రాంగ్-సైడ్ డ్రైవింగ్ వద్దు: ట్రాఫిక్ రద్దీ తక్కువగా ఉండే రాత్రి వేళల్లో లేదా ఆఫ్-పీక్ సమయాల్లో కూడా ఎలాంటి పరిస్థితుల్లోనూ రోడ్డుకు రాంగ్ సైడ్ లేదా నిర్దేశిత ట్రాఫిక్ ప్రవాహానికి వ్యతిరేకంగా వాహనాలు నడపరాదు. రాంగ్-సైడ్ డ్రైవింగ్ వల్ల ఎదురెదురుగా వాహనాలు ఢీకొని ప్రాణాపాయం జరిగే తీవ్ర ప్రమాదం ఉంది.

-అనధికారిక / ఆటంకం కలిగించే పార్కింగ్ వద్దు: రోడ్డుకు తప్పుడు వైపున, మలుపుల వద్ద, ట్రాఫిక్‌కు అడ్డంకిగా మారేలా, రద్దీని పెంచేలా లేదా అత్యవసర వాహనాల రాకపోకలను అడ్డుకునే రీతిలో వాహనాలను నిలపవద్దు.

-ధ్రువీకరించని వదంతులను నమ్మవద్దు: అనధికారిక సోషల్ మీడియా గ్రూపులలో ప్రచారమయ్యే ధ్రువీకరించని ట్రాఫిక్ సమాచారాన్ని నమ్మవద్దు మరియు ఫార్వర్డ్ చేయవద్దు. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఇచ్చే అధికారిక అప్‌డేట్‌లను మాత్రమే విశ్వసించండి.

**ప్రజలకు విజ్ఞప్తి**

ప్రస్తుతం జరుగుతున్న 'హెచ్-సిటీ' నిర్మాణ పనుల కారణంగా రోడ్డు విస్తీర్ణం తగ్గడంతో, కేబీఆర్ పార్క్ చుట్టూ సురక్షితమైన ,సాఫీగా సాగే రాకపోకలను కొనసాగించడమే ప్రాథమిక లక్ష్యంగా ఈ వన్-వే విధానాన్ని ఒక ట్రాఫిక్ నిర్వహణ చర్యగా అమలు చేయడం జరుగుతోంది.ఈ సమయంలో నగర పౌరులందరూ సహకరించాలని కోరినారు. నిర్దేశించిన ట్రాఫిక్ దిశ, లేన్ క్రమశిక్షణ మరియు సైన్ బోర్డులను పాటించడం ఈ కొత్త విధానం విజయవంతం కావడానికి అత్యంత ఆవశ్యకం.పౌరులు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ అధికారిక సూచనలను మరియు క్షేత్రస్థాయి ఆదేశాలను కచ్చితంగా పాటించాలని, సోషల్ మీడియాలో వచ్చే ధ్రువీకరించని సమాచారాన్ని నమ్మవద్దని కోరారు. సీసీటీవీ నిఘా, డ్రోన్ సమాచారం , క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు 24 గంటలూ (24ఇ7) ట్రాఫిక్ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తారు. తద్వారా తాజా పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన కార్యాచరణ మార్పులను ఎప్పటికప్పుడు చేపడతారు.

# రిటైర్డ్ ఐపీఎస్ అధికారి భార్య దారుణ హత్య కేసులో నేపాల్ ముఠా సభ్యుడిపై పీడీ యాక్ట్ ప్రయోగం

**హైదరాబాద్ కమిషనరేట్ , క్రైమ్ బ్యూరో ఆగస్టు 11 (పీపుల్స్ న్యూస్) :** జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి రాయ్ వినయ్ రంజన్ భార్య తనుజా రంజన్ (62) దారుణ హత్య, దోపిడీ (మర్డర్ ఫర్ గెయిన్) కేసులో ప్రధాన నిందితుడైన నేపాల్ ముఠా సభ్యుడిపై హైదరాబాద్ నగర పోలీసులు పీడీ యాక్ట్ ప్రయోగించారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ మంగళవారం అధికారిక ప్రకటన విడుదల చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. నేపాల్‌లోని అచ్చామ్ జిల్లా, తిమిల్‌సైన్ గ్రామానికి చెందిన సునీల్ బహదూర్ ఔజీ అలియాస్ సునీల్ పరియార్ (29) కార్ డ్రైవర్, ప్రస్తుతం నవీ ముంబైలోని పన్వేల్ వాసి) నేరపూరిత చరిత్రను పరిగణనలోకి తీసుకుని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ప్రివెన్షన్ ఆఫ్ డేంజరస్ యాక్టివిటీస్ యాక్ట్-1986 సెక్షన్ 3(2) కింద నిందితుడిపై మంగళవారం పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు తరలించారు. జూబ్లీహిల్స్ పోలీసులు నమోదైన కేసులో నిందితుడు తన ముఠా సభ్యులతో కలిసి పథకం ప్రకారం తనుజా రంజన్ నివాసంలోకి అక్రమంగా చొరబడ్డాడు. వృద్ధురాలిని బంధించి, ఊపిరాడకుండా చేసి అత్యంత కిరాతకంగా హతమార్చారు. అనంతరం ఇంట్లోని బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులను దోచుకెళ్లారు.



ఈ కేసులో పోలీసులు తీవ్రంగా శ్రమించి నిందితుడిని 2026 మే 22న అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.ఇతనికి అంతర్రాష్ట్ర నేర చరిత్ర కూడా ఉంది:గుజరాత్‌లోని జామ్‌నగర్ జిల్లా 'ఎ' డివిజన్ పోలీస్ స్టేషన్‌లో , మహారాష్ట్రలోని నైగావ్ పోలీస్ స్టేషన్‌లో దోపిడీ కేసు నమోదు చేశారు. నేర తీవ్రత, సమాజ భద్రత , పౌరుల రక్షణ ను దృష్టిలో ఉంచుకుని ఈ పీడీ యాక్ట్ ఉత్తర్వులు అమలు చేసి నట్లు పోలీసులు వెల్లడించారు. సమాజ శాంతిభద్రతలకు విఘా తం కలిగిస్తూ వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే అలవాటుపడిన నేర గాళ్లపై చట్టప్రకారం కఠిన చర్యలు కొనసాగుతాయని తెలిపారు,

# లాల్‌దర్వాజ బోనాల ఉత్సవాల్లో 116 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్న హైదరాబాద్ సీసీఎస్

- హైదరాబాద్ అడిషనల్ సీపీ (క్రైమ్స్ - సిట్) యం. శ్రీనివాస్ వెల్లడి















హైదరాబాద్ కమిషనరేట్,క్రైమ్ బ్యూరో ఆగస్టు 11 (పీపుల్స్ న్యూస్): లాల్‌దర్వాజ బోనాల ఉత్సవాల సందర్భంగా భక్తులు, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆస్తి సంబంధిత నేరాల నియంత్రణ కోసం డీడీ సీసీఎస్ స్పెషల్ క్రైమ్ బృందాలను బందోబస్తులో రంగంలోకి దించినట్లు హైదరాబాద్ నగర అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (క్రైమ్స్ & సిట్) యం. శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నివారణ చర్యల్లో భాగంగా స్పెషల్ క్రైమ్ టీమ్ ఉత్సవ ప్రాంతం మరియు పరిసరాల్లో ముమ్మర నిఘా, విస్తృత తనిఖీలు, అనుమానిత వ్యక్తుల పరిశీలన చేపట్టిందని పేర్కొన్నారు. ముఖ్యంగా పాత నేరస్తులు, అలవాటుపడిన నేరగాళ్లు, మోడస్ ఒపరాండీ నేరగాళ్లు, ఆస్తి సంబంధిత నేరస్తులు, గతంలో నేర చరిత్ర ఉన్నవారి కదలికలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించినట్లు తెలిపారు. ప్రధాన ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు, రద్దీగా ఉండే ప్రాంతాలు, నేరాలకు ఆస్కారమున్న సున్నితమైన ప్రదేశాలలో ప్రత్యేక నిఘా ఉంచామని, అనుమానాస్పద కదలికలను గుర్తించడానికి మఫ్టీ పోలీసులను రంగంలోకి దించినట్లు వివరించారు. చోరీలు, చైన్ స్నాచింగ్‌లు, జేబుదొంగతనాలు, ఆస్తి సంబంధిత నేరాల నివారణే ధ్యేయంగా ఈ చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా స్పెషల్ క్రైమ్ బృందం మొత్తం 116 మంది అనుమానితులను అదుపులోకి తీసుకుని సమగ్ర విచారణ జరిపినట్లు అడిషనల్ సీపీ తెలిపారు. ఉత్సవ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ కెమెరాలు, పోలీస్ శాఖ నేరస్తుల డేటాబేస్ ద్వారా వారి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించగా, వీరిలో 8 మంది పాత నేర చరిత్ర కలిగిన వ్యక్తులుగా గుర్తించినట్లు పేర్కొన్నారు. వీరిని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం సంబంధిత స్థానిక పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు ఆయన తెలిపారు. స్పెషల్ క్రైమ్ టీమ్, స్థానిక పోలీసుల సమన్వయంతో ఉత్సవాల్లో శాంతిభద్రతల పరిరక్షణ సాధ్యమైందని, పటిష్టమైన నిఘా, ముందస్తు చర్యల వల్ల ఉత్సవ పరిసరాల్లో ఎలాంటి సెల్‌ఫోన్ చోరీలు, గొలుసు దొంగతనాలు లేదా చైన్ స్నాచింగ్ ఘటనలు నమోదు కాలేదని యం. శ్రీనివాస్ స్పష్టం చేశారు. పండుగను ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించిన భక్తులకు, ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ.. పౌరులంతా ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ తమ విలువైన వస్తువులను జాగ్రత్తగా చూసుకోవాలని, ఎలాంటి అనుమానాస్పద కదలికలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.























# ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- ●అంగన్వాడీ పిల్లలకు బాలామృతాన్ని విధిగా అందించాలి
- ●పిల్లల పోషణపై తల్లిదండ్రులు కూడా బాధ్యతగా వ్యవహరించాలి
- ●జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ



వీరులపాడు: ఆగస్టు 11, 2026. వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలోని సక్షం అంగన్వాడీ కేంద్రం, ఉర్దూ పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం, పాఠశాలలో సౌకర్యాలు, పిల్లల ఆరోగ్యం, పోషణ, మౌలిక వసతులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. పోషకాహార లోపం







కారణంగా ఎత్తుకు తగిన బరువు లేని పిల్లల వివరాలను అంగన్వాడీ సిబ్బంది నమోదు చేసిన తీరును పరిశీలించారు. పిల్లలను స్వయంగా బరువు తూయించి, యాప్‌లో నమోదైన వివరాలతో క్రాస్ చెక్ చేశారు. బరువు తక్కువగా ఉన్న చిన్నారి తల్లితో జిల్లా కలెక్టర్ మాట్లాడి, బాలామృతాన్ని ఏ విధంగా వినియోగిస్తున్నారో, పిల్లలకు ఆహారం అందించే విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలపై అంగన్వాడీ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని, అలాంటి పిల్లల విషయంలో తల్లులు కూడా బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పిల్లలకు అందించాల్సిన బాలామృతాన్ని విధిగా అందిస్తూ, వారి ఆరోగ్యం, బరువు పెరుగుదలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రానికి ప్రస్తుతం బోరు ద్వారా నీటిని వినియోగిస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సింటెక్స్ ట్యాంక్ ఏర్పాటు చేసి, మోటార్ ద్వారా నీటిని ట్యాంకుకు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను ఆదేశించారు. అనంతరం ఉర్దూ పాఠశాల ఆవరణను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రం, ఉర్దూ పాఠశాలకు కొద్ది దూరంలో నిలిచిపోయిన నీటి సరఫరా పైప్‌లైన్‌ను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రం, ఉర్దూ పాఠశాలకు తాగునీటి సరఫరా అందేలా నిలిచిపోయిన పైప్‌లైన్ పనులను పూర్తి చేయాలని ఆర్డీవోను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో నందిగామ ఆర్డీవో గద్దిపాటి అనిల్ కుమార్, తహసీల్దార్ పాలపర్తి రవికుమార్, ఎంపీడీవో శేఖర్, ఎంఈఓ కెనడి, సీడీపీవో జి.లక్ష్మీ భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యంతర బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించిన ఎమ్మెల్సీ అనంతబాబు..



రాజమహేంద్రవరం: దళిత డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిందితుడైన ఎమ్మెల్సీ అనంతబాబు మరోసారి మధ్యంతర బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించారు. ఈ నెల 17 నుంచి శాసన మండలి సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో బెయిల్ ఇవ్వాలని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఎమ్మెల్సీ తరఫు న్యాయవాది కోర్టులో పిటిషన్ వేశారు. తాను శాసన మండలి సభ్యుడినని, సమావేశాలకు తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉందని పిటిషన్‌లో అనంతబాబు పేర్కొన్నారు.మండలి సమావేశాల నేపథ్యంలో తనకు బెయిల్ మంజూరు చేయాలని కోర్టును అనంతబాబు అభ్యర్థించారు. ఈ పిటిషన్‌పై బుధవారం నాడు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముప్పాళ్ల సుబ్బారావు కౌంటర్ దాఖలు చేయనున్నారు. అనంతరం పిటిషన్‌పై కోర్టు విచారణ చేపట్టనుంది. ఈ నెల 13న ఆయన బెయిల్ పిటిషన్ విచారణకు రానుంది. వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో అనంతబాబు నిందితుడిగా ఉన్న విషయం తెలిసిందే. శాసన మండలి సమావేశాలకు హాజరయ్యేందుకు మధ్యంతర బెయిల్ కోరుతూ ఆయన మరోసారి కోర్టును ఆశ్రయించడం ప్రస్తుతం ప్రాధాన్యం సంతరించుకుంది.

# సాంఘిక వ్యతిరేక శక్తులపై ఫలక్‌నుమా పోలీసుల ఉక్కుపాదం

- 7 గురికి జైలు శిక్ష ఖరారు

హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 11 (పీపుల్స్ న్యూస్): సాంఘిక వ్యతిరేక శక్తులపై ఫలక్‌నుమా పోలీసుల ఉక్కుపాదం మోపారు. ఈ కేసులో ఏడుగురు జైలు శిక్ష ఖరారు చేశారు. ఈ సంఘటన ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఫలక్‌నుమా డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.ఎ. జావెద్ తెలిపిన వివరాల ప్రకారం.. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, బహిరంగ ప్రదేశాలలో న్యూసెన్స్ సృష్టిస్తూ, అనుమానాస్పదంగా తిరుగుతూ సమాజ ప్రశాంతతను దెబ్బతీసే సాంఘిక వ్యతిరేక శక్తులపై ఫలక్‌నుమా పోలీసులు నిఘాను, కఠిన చర్యలను మరింత ముమ్మరం చేసినట్లు తెలిపారు. ఈ నివారణ చర్యల్లో భాగంగా వివిధ కేసులలో పట్టుబడిన ఏడుగురు నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచగా, 9వ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ (హైదరాబాద్) వారి నేరాలను నిర్ధారిస్తూ వేర్వేరు కేసుల్లో 3 రోజుల నుండి 8 రోజుల వరకు జైలు శిక్ష విధించారని ఏసీపీ పేర్కొన్నారు.శిక్ష పడిన వారిలో బాలాపూర్





పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన రౌడీషీటర్ హుస్సేన్ ఖాన్ (20) కత్తిని చేతబూని వీధుల్లో అనుమానాస్పదంగా తిరుగుతుండగా ఫలక్‌నుమా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇతనిపై హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్ సెక్షన్ 61-ఎ కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఇతనికి 8 రోజుల సాధారణ జైలు శిక్ష విధించింది. అలాగే అనుమానాస్పద కదలికలు, బహిరంగ ప్రదేశాలలో న్యూసెన్స్ సృష్టించడం, ప్రజలపై దాడులకు పాల్పడడం వంటి నేరాలకు సంబంధించి మిగిలిన ఆరుగురు నిందితులకు ఆయా కేసులలో 3 రోజుల చొప్పున జైలు శిక్ష పడిందని వివరించారు. ఫలక్‌నుమా పోలీసుల హెచ్చరిక: ప్రజా శాంతికి భంగం కలిగించినా, బహిరంగ ప్రదేశాలలో అల్లర్లు సృష్టించినా, ప్రజలను బెదిరించినా, దాడులకు దిగినా లేదా ఆయుధాలు ధరించి తిరిగినా రౌడీషీటర్లు, పాత నేరస్తులు మరియు సాంఘిక వ్యతిరేక శక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని ఏసీపీ హెచ్చరించారు. చట్టాన్ని ఉల్లంఘించే వారి పట్ల ఎలాంటి ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు. ముందస్తు నిఘా, తనిఖీలు, న్యాయపరమైన చర్యలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.అదే సమయంలో, తమ పరిసర ప్రాంతాలలో ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు, చట్టవిరుద్ధ కార్యకలాపాలు లేదా ఆయుధాలు కలిగి ఉన్న సమాచారం తెలిస్తే వెంటనే ఫలక్‌నుమా పోలీసులకు తెలపాలని ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.


బుధవారం,
ఆగస్టు 12, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక





హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
బుధవారం, ఆగస్టు 12, 2026





MANOJ FLEX
PRINTING & PHOTO FRAMES
Happy Birthday
Jagan Anna
12 AUG
తెలంగాణ ఉద్యమంలో కదం తొక్కి, విద్యార్థుల సమస్యల పరిష్కారణ లో తన మార్క్ చూపించి, విద్యార్థులు హర్షించే JNTUH యూనివర్శిటీ విద్యార్థి నేతగా, పాలిటెక్నీక్ విద్యార్థుల ఉద్యమకెరటం, యావత్తు విద్యార్థులు మెచ్చిన నాయకునిగా జన నీరాజనాలు అందుకుంటున్న విద్యార్థి ఉద్యకారుడు
ఎరవెల్లి జగన్ గారికి
హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు.

# జురెల్‌కు బదులు సర్ఫరాజ్ ఖాన్‌ను ఆడించాలి

## టీమిండియా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్



రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా శ్రీలంకతో జరిగే తొలి మ్యాచ్‌లో ధ్రువ్ జురెల్‌కు బదులు సర్ఫరాజ్ ఖాన్‌ను ఆడించాలని టీమిండియా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ సూచించాడు. ధ్రువ్ జురెల్ కంటే కూడా సర్ఫరాజ్ ఖాన్‌కు స్పిన్ బౌలింగ్‌ను అలవోకగా ఆడుతాడని అభిప్రాయపడ్డాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2027లో భాగంగా రెండు టెస్ట్‌ల సిరీస్ కోసం టీమిండియా శ్రీలంక పర్యటన వెల్లిన సంగతి తెలిసిందే. శనివారం(ఆగస్ట్ 15) గాలే వేదికగా తొలి టెస్ట్ ప్రారంభం కానుంది. ఇప్పటికే శ్రీలంకకు చేరి వామప్ మ్యాచ్ ఆడిన టీమిండియా ఈ సిరీస్ కోసం అన్ని విధాల సిద్ధమైంది. తొలి టెస్ట్ నేపథ్యంలో తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన కైఫ్.. తన తుది జట్టు అంచనాను వెల్లడించాడు. ధ్రువ్ జురెల్‌కు బదులు సర్ఫరాజ్ ఖాన్‌ను ఎంచుకున్నాడు. 'సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ధ్రువ్ జురెల్‌కు తుది జట్టులో అవకాశం కల్పిస్తారేమో. అతను నిలకడగా రాణించనప్పటికీ.. జట్టులో భాగమని భావిస్తే మాత్రం సర్ఫరాజ్ ఖాన్‌కు నిరాశే ఎదురవుతుంది. అతను అవకాశం కోసం ఎదురు చూడాల్సి వస్తుంది. కానీ నా అభిప్రాయం ప్రకారం ధ్రువ్ జురెల్‌కు బదులు సర్ఫరాజ్ ఖాన్‌ను ఆడించాలి. ఎందుకంటే.. ధ్రువ్ జురెల్ కంటే సర్ఫరాజ్ ఖాన్ స్పిన్ బాగా ఆడుతాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో పిచ్ కండిషన్స్ అర్థమయ్యే కొద్దీ సర్ఫరాజ్ ఖాన్ రకరకాల షాట్స్ ఆడుతూ తనదైన శైలిలో బ్యాటింగ్‌ను కొనసాగించగలడు. ముఖ్యంగా ఉపఖండపు పిచ్‌ల్లో ఆట నాలుగో లేదా ఐదో రోజు వచ్చేసరికి పరిస్థితులు పూర్తిగా స్పిన్‌కు అనుకూలంగా మారిపోతాయి. ఇలాంటి కండిషన్స్‌లో బ్యాటింగ్ చేయడం కష్టంగా మారుతుంది. అప్పుడు సర్ఫరాజ్ ఖాన్ జట్టుకు బాగా ఉపయోగపడగలడు. అతను స్వీప్, రివర్స్ స్వీప్, ఎక్స్‌ట్రా కవర్స్, బ్యాక్‌ఫుట్ ఇలా ఏ షాటైనా స్పిన్ బౌలింగ్‌లో ఆడగలడు. మరోవైపు జురెల్ ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్నాడు. వామప్ మ్యాచ్‌లోనూ అతను రెండు ఇన్నింగ్స్‌ల్లో 18 పరుగులు మాత్రమే చేశాడు.'అని కైఫ్ చెప్పుకొచ్చాడు. తన జట్టులో కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్‌లను ఓపెనర్‌గా ఎంపిక చేసిన కైఫ్.. దేవదత్ పడిక్కల్, శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్‌లతో పాటు సర్ఫరాజ్ ఖాన్, రవీంద్ర జడేజాలను మిడిలార్డర్ బ్యాటర్లుగా ఎంచుకున్నాడు. మానవ్ సుతార్, సారాన్ష్ జైన్‌లో ఒకరికి అవకాశం దక్కుతుందని, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ స్పెషలిస్ట్ బౌలర్లుగా బరిలోకి దిగుతాడని అంచనా వేసాడు.

# కోహ్లీపై మాజీ ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్ ప్రశంసల జల్లు

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై మాజీ ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్ ప్రశంసల జల్లు కురిపించాడు. విరాట్ కోహ్లీ జట్టులో ఉంటే ఆటగాళ్లందరికీ పునకాలేనని చెప్పాడు. సహచర ఆటగాళ్లపై కోహ్లీ ప్రభావం తీవ్రంగా ఉంటుందని చెప్పాడు. అతని కారణంగా చుట్టూ ఉన్న ఆటగాళ్లు కూడా మైదానంలో మరింత ఎఫెర్ట్ పెడుతారని తెలిపాడు. బ్యాటింగ్‌లోనే కాకుండా ఫీల్డింగ్‌లోనూ కోహ్లీ తోపేనని చెప్పాడు. టీమిండియా ఫీల్డింగ్ కోచ్ బాధ్యతల నుంచి టీ దిలీప్ ఇటీవలే తప్పుకున్న సంగతి తెలిసిందే. విరాట్ కోహ్లీ సారథ్యంలోనే 2021లో ఫీల్డింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన టీ దిలీప్ ఐదేళ్లు సేవలందించాడు. ఇంగ్లండ్ టూర్ అనంతరం అతని కాంట్రాక్ట్‌ను పొడిగించేందుకు బీసీసీఐ నిరాకరించింది. దాంతో టీ దిలీప్‌కు ఉద్వాసన తప్పలేదు. తాజాగా జియోస్టార్ షోలో మాట్లాడిన టీ దిలీప్.. కోహ్లీ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. మ్యాచ్ ఆడుతున్నా.. ట్రైనింగ్ సెషన్స్‌లో పాల్గొన్నా ఒకే ఇంటెంట్ చూపిస్తాడని తెలిపాడు. ట్రైనింగ్ సెషన్స్‌లో కూడా డైవ్ చేస్తూ బంతులను అడ్డుకుంటాడని దిలీప్ వెల్లడించాడు. 'విరాట్ కోహ్లీ.. ఇంటెన్సిటీ విషయంలో ఏ మాత్రం రాజీపడడు. పవర్‌ప్లేలో అతని ఆట తీరును మీరు చూసే ఉంటారు. బ్యాటర్‌గా అతను ఎలా ఉంటాడో.. కవర్ లేదా షార్ట్ మిడ్ వికెట్‌లో అతను ఫీల్డింగ్ చేసే తీరు కూడా అద్భుతంగా ఉంటుంది. ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లోనూ విరాట్ కోహ్లీ చాలా చురుకుగా డైవ్స్ చేస్తూ ఫీల్డింగ్ చేశాడు. తన ఆటతీరుతో ప్రత్యర్థిపై ఒత్తిడి తీసుకొస్తాడు. కెరీర్ చివరి దశలో ఉన్నా కూడా డెత్ ఓవర్లలో మైదానం చుట్టూ పరుగెడుతాడు. సర్కిల్ బయటకు ఫీల్డింగ్ విస్తరించినప్పుడు పరుగెత్తే తొలి ఆటగాడు అతనే. జట్టు కోసం అతను చూపించే ఇంటెంట్ అమోఘం. మైదానంలో అతని ప్రవర్తన నన్ను విపరీతంగా ఆకట్టుకుంటుంది. బంతి దగ్గరగా ఉన్నప్పుడే కాకుండా దూరంగా ఉన్నప్పుడు కూడా రియాక్ట్ అవుతుంటాడు. బంతి ఎప్పుడూ తన చేతుల్లోనే ఉండాలని కోరుకుంటాడు. విరాట్ కోహ్లీ ఆట తీరు.. ప్రాక్టీస్ సెషన్స్, మ్యాచ్‌ల్లోనూ ఒకేలా ఉంటుంది. అతనితో కలిసి ఆడుతున్నప్పుడు ఇతర ఆటగాళ్లు కూడా ప్రభావితమవుతారు. మైదానంలో మరింత ఎఫెర్ట్ పెట్టే ప్రయత్నం చేస్తారు. జట్టులో విరాట్ కోహ్లీ తీసుకువ్చే ప్రభావం అలాంటిది.'అని దిలీప్ కొనియాడాడు.





# పంత్‌కు అండగా మహమ్మద్ కైఫ్

పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్‌కు మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ అండగా నిలిచాడు. ప్రస్తుతం రిషభ్ పంత్ గడ్డు కాలం ఎదుర్కొంటున్నాడని, భారత టీ20, వన్డే జట్లలో చోటు కోల్పోయాడని తెలిపాడు. కానీ టెస్ట్‌ల్లో రిషభ్ పంత్‌కు తిరుగులేదని, శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో పంత్ రాణిస్తాడని కైఫ్ విశ్వాసం వ్యక్తం చేశాడు. రెండేళ్ల క్రితం భారత్ తరఫున చివరి అంతర్జాతీయ వైట్ బాల్ మ్యాచ్ ఆడిన రిషభ్ పంత్.. వరుసగా రెండు ఐపీఎల్ సీజన్లలో దారుణంగా విఫలమయ్యాడు. రూ.27 కోట్ల భారీ క్యాష్ ప్రైజ్ ట్యాగ్ రిషభ్ పంత్‌పై అనవసర ఒత్తిడిని తీసుకొచ్చింది. రిషభ్ పంత్ వైఫల్యంతో లక్నో సూపర్ జెయింట్స్ రెండు సీజన్లలో పేలవ ప్రదర్శన కనబర్చింది. దాంతో ఆ జట్టు కెప్టెన్సీ బాధ్యతల నుంచి రిషభ్ పంత్ తప్పుకున్నాడు. వైట్ బాల్ క్రికెట్‌లో విఫలమైనా రెడ్ బాల్ క్రికెట్‌లో పర్వాలేదనిపించాడు. శ్రీలంకతో టెస్ట్ సిరీస్‌కు ముందు రిషభ్ పంత్ గురించి మాట్లాడిన కైఫ్.. ఇప్పటికీ సుదీర్ఘ ఫార్మాట్‌లో అతను గొప్ప ఆటగాడేనని అభిప్రాయపడ్డాడు. అయితే తనపై నిరంతరం ప్రతికూల వార్తలు వస్తుండటం వల్ల 28 ఏళ్ల రిషభ్ పంత్ తీవ్ర ఒత్తిడిలో ఉన్నాడని తెలిపాడు. అతనికి జట్టు మద్దతుగా నిలవాలని కోరాడు.'రిషభ్ పంత్‌ను ఇతర ఫార్మాట్లకు పరిగణనలోకి తీసుకోవడం లేదు. అతను వన్డేలు ఆడి చాలా రోజులు అయ్యింది. టీ20ల్లో అతని పేరును కూడా పరిశీలించడం లేదు. ఐపీఎల్‌లో కూడా అతను గడ్డు కాలం ఎదుర్కొన్నాడు. ప్రస్తుతం అతని గాశారం ఏ మాత్రం బాలేదు. కానీ టెస్ట్ క్రికెట్‌లో నేను అతన్ని కొంచెం భిన్నంగా చూస్తాను. టెస్ట్ మ్యాచ్‌ల్లో అతను ఏం చేయగలడో పరిగణనలోకి తీసుకొని మద్దతు ఇస్తాను. భారత జట్టుకు ఎన్నో చిరస్మరణీయమైన విజయాలు అందించిన పంత్.. అప్‌కమింగ్ రెండు టెస్ట్‌ల సిరీస్‌లో ఎలా రాణిస్తాడో చూడాలనుకుంటున్నా. అతనిపై చాలా ఒత్తిడి ఉందని తెలుసు. మీడియాలో అతని పేరును సాకూలంగా ప్రస్తావించడం లేదు. అతని గురించి ప్రతికూల చర్చలే జరుగుతున్నాయి. అత్యధిక ధర పలికిన ఆటగాడిగా రికార్డ్ సాధించిన విషయాన్ని పక్కన పెడితే.. అతని జట్టు దారుణంగా విఫలమై పాయింట్ల పట్టికలో వెనుకంజలో నిలిచింది. దాంతో జనాలు పంత్ గురించి ప్రతికూల చర్చలు చేశారు. కానీ టెస్ట్ క్రికెట్‌లో అతను ఎప్పటికీ గొప్ప ఆటగాడే.'అని కైఫ్ చెప్పుకొచ్చాడు. భారత్ తరఫున ఇప్పటి వరకు 50 టెస్ట్‌లు ఆడిన రిషభ్ పంత్ 43.37 సగటుతో 3557 పరుగులు చేశాడు. ఇందులో 19 హాఫ్ సెంచరీలతో పాటు 8 శతకాలు ఉన్నాయి.


# బంగాల్ క్రికెటర్ అభిషేక్ పోరెల్ అరెస్ట్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) దిల్లీ క్యాపిటల్స్ టీమ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న బంగాల్ క్రికెటర్ అభిషేక్ పోరెల్‌ను కోల్‌కతా పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. ఓ వైద్య విద్యార్థిని ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నమోదైన అత్యాచారం, బెదిరింపులు, దాడి తదితర ఆరోపణల కేసులో అభిషేక్ పోరెల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హుగ్లీ జిల్లా పరిధిలో నమోదైన ఆ కేసులో అభిషేక్ పోరెల్‌ను అరెస్ట్ చేయాలని ఇటీవల కలకత్తా హైకోర్టు పోలీసులను ఆదేశించింది. ఈ నేపథ్యంలో పోలీసులు చర్యలు చేపట్టారు. అయితే హుగ్లీ రూరల్ ఎస్పీ కున్వర్ భూషణ్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం, దమ్‌దమ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎమామి సిటీలో అభిషేక్ పోరెల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయనను కోర్టులో హాజరుపరిచారు. ఆ కేసులో దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. కర్ణాటకకు చెందిన ఓ వైద్య విద్యార్థిని గత జూన్‌లో హుగ్లీలోని మోగ్రా పోలీస్ స్టేషన్‌లో అభిషేక్ పోరెల్‌పై ఫిర్యాదు చేసింది. తనకు, అభిషేక్ పోరెల్‌కు సుమారు మూడు సంవత్సరాలుగా సంబంధం ఉందని ఆమె పేర్కొంది. పెళ్లి చేసుకుంటానని హామీ ఇచ్చి తనతో శారీరక సంబంధం పెట్టుకున్నాడని ఆరోపించింది. ఇద్దరం కలిసి విదేశాలకు కూడా వెళ్లినట్లు ఫిర్యాదులో తెలిపింది. అయితే గత ఏడాది నుంచి తమ మధ్య విభేదాలు మొదలయ్యాయని ఆమె పేర్కొంది. ఆ తర్వాత పోరెల్ తనకు దూరంగా ఉండటం ప్రారంభించాడని ఆరోపించింది. పెళ్లి చేసుకుంటానని గతంలో చెప్పినప్పటికీ ఇప్పుడు ఆ హామీని నిలబెట్టుకోవడానికి నిరాకరిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొంది. అభిషేక్ పోరెల్ తనపై దాడి చేశాడని, బెదిరింపులకు పాల్పడ్డాడని వైద్య విద్యార్థిని ఆరోపించింది. అంతేకాకుండా తనను కొంతకాలం నిర్బంధించి, ఆహారం కూడా ఇవ్వకుండా ఒంటరిగా ఉంచాడని ఫిర్యాదులో పేర్కొంది. ఆ కారణంగా తాను శారీరకంగా బలహీనపడటంతో పాటు సరిగ్గా నడవలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపింది. తనకు గాయాలు కావడంతో అత్యవసరంగా వైద్య చికిత్స తీసుకోవాల్సి వచ్చిందని ఆమె ఆరోపించింది. ప్రయాణానికి సంబంధించిన ఏర్పాట్లు ఉన్నప్పటికీ గాయాల కారణంగా వైద్య సహాయం పొందాల్సి వచ్చిందని ఫిర్యాదులో పేర్కొంది. వైద్య విద్యార్థిని ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే అభిషేక్ పోరెల్ ఆచూకీ కోసం ప్రయత్నించినప్పటికీ వెంటనే అతడిని అదుపులోకి తీసుకోలేకపోయారు. దీంతో బాధితురాలు కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది. ఇటీవల కేసును పరిశీలించిన కలకత్తా హైకోర్టు, ఆరోపణలు ఎదుర్కొంటున్న క్రికెటర్‌ను అరెస్ట్ చేయాలని పోలీసులను ఆదేశించింది. దీంతో పోలీసులు అభిషేక్ పోరెల్ కోసం గాలింపు చేపట్టారు. చివరకు దమ్‌దమ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎమామి సిటీలో అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ కేసులో అత్యాచారం, క్రిమినల్ బెదిరింపులు, దాడి, నిర్బంధం తదితర ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతోంది. తనపై వచ్చిన ఆరోపణలను అభిషేక్ పోరెల్ గతంలో ఖండించినట్లు సమాచారం.

# భువనేశ్వర్‌లో కాంటినెంటల్ టూర్

## ఈ నెల 22న 18 క్రీడాంశాల్లో పోటీలు



న్యూఢిల్లీ : భారత అథ్లెటిక్స్‌కు చిరునామాగా మారేందుకు భువనేశ్వర్ మరో అడుగు ముందుకేసింది. గత ఏడాది కళింగ స్టేడియంలో ఇండియన్ ఓపెన్ వరల్డ్ అథ్లెటిక్స్ బ్రాంజ్ లెవల్ టోర్నమెంట్ నిర్వహించగా.. తాజాగా వరల్డ్ అథ్లెటిక్స్ ఈ టోర్నమెంట్ స్థాయిని పెంచింది. దీంతో ఈ ఏడాది ఇక్కడ కాంటినెంటల్ సిల్వర్ లెవల్ టోర్నమెంట్ జరుగనుంది. స్థాయి పెరగటంతో ఇక్కడ పోటీపడిన అథ్లెట్లకు కేటగిరీ బీ పాయింట్లు దక్కనుండగా, ప్రపంచ ర్యాంకింగ్స్‌లో ప్రభావం చూపుతుంది. ఈ నెల 22న జరుగనున్న కాంటినెంటల్ సిల్వర్ లెవల్ టోర్నమెంట్‌లో 18 క్రీడాంశాలకు వరల్డ్ అథ్లెటిక్స్ అనుమతి ఇచ్చింది. పురుషుల విభాగంలో 100మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్లు, 5000మీటర్లు, 110మీటర్ల హార్డిల్స్, హై జంప్, లాంగ్‌జంప్, షాట్‌పుట్, జావెలిన్ త్రో ఉండనుం డగా.. మహిళల విభాగంలో 100 మీటర్లు, 400 మీటర్లు, 1500 మీటర్లు, 5000మీటర్లు, 100 మీటర్ల హార్డిల్స్, హై జంప్, లాంగ్ జంప్, డిస్కస్ త్రో, జావెలిన్ త్రో ఉండనున్నాయి. గత ఏడాది బ్రాంజ్ లెవల్ టోర్నమెంట్లో ప్రైజ్‌మనీ రూ.25 లక్షలు కాగా.. తాజాగా సిల్వర్ లెవల్ టోర్నమెంట్‌కు ప్రైజ్‌మనీ రూ.75 లక్షలు ఇవ్వనున్నారు. 2028 ఆసియా ఇండోర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్‌తో పాటు అదే ఏడాది ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్‌కు సైతం భువనేశ్వర్ వేదికగా నిలువనున్న సంగతి తెలిసిందే.

**బరిలో స్టార్ అథ్లెట్లు**

భువనేశ్వర్ కాంటినెంటల్ సిల్వర్ లెవల్ టోర్నమెంట్‌లో భారత అగ్రశ్రేణి అథ్లెట్లు పోటీపడనున్నారు. స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా డైమండ్ లీగ్‌లో ఆ నెల 21న పోటీపడనున్నాడు.

దీంతో అతడు ఈ ఈవెంట్‌లో పోటీపడటం లేదు. కామన్‌వెల్త్ క్రీడల్లో పతకాలు సాధించిన మురళీ శ్రీశంకర్, యశ్ వీర్ సింగ్, గుర్విందర్ సింగ్, సీమా కలిరామా, సర్వేశ్‌లు ఇక్కడ పోటీపడనున్నారు. ప్రస్తుతం భారత అథ్లెటిక్స్ బృందం పోలాండ్‌లో శిక్షణ పొందుతుంది. అక్కడ్నుంచి నేరుగా భువనేశ్వర్‌కు చేరుకుని పోటీల్లో పాల్గొంటా రు.

# పళ్ల బురుసు సందేశాత్మక చిత్రం



'పళ్ళ బురుసు' లాంటి మంచి సందేశాత్మక చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై నిర్మిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు నిర్మాత సుప్రియ యార్లగడ్డ. సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్, ప్రజ్వల్, గోమతి రెడ్డి ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమాని ఉదయ్ చౌహాన్ తెరకెక్కించారు. ఈ నెల 14న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుప్రియ మాట్లాడుతూ.. ఏఎన్నార్ ఉండిఉంటే మంచి చిత్రాన్ని నిర్మిస్తున్నందుకు ప్రశంసించేవారని అన్నారు. 'అందరూ ఎంతో ప్రేమించి తీసిన సినిమా 'పళ్ళ బురుసు'. దీన్ని చూస్తున్నంత సేపూ నవ్వుతూనే ఉన్నా. అదే సమయంలో కన్నీళ్లొచ్చాయి. మనసు బరువెక్కింది. ఇంత మంచి సినిమా చేసినందుకు చాలా తృప్తిగా అనిపించిందని నాగార్జున అన్నారు. . ఆయన అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై మరో నిర్మాత వివేక్ కృష్ణపాణితో కలిసి నిర్మించిన చిత్రమే 'పళ్ళ బురుసు'. అన్నపూర్ణ స్టూడియోస్ 50ఏళ్లు పూర్తి చేసుకుంది. నాన్న ప్రారంభించిన ఈ సంస్థలో ఎన్నో చక్కటి సినిమాలు చేశాం. ఈ 50వ సంవత్సరం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నాం. అన్నపూర్ణ డిస్ట్రిబ్యూషన్‌ని విస్తరించాం. ఇక ఈ చిత్ర విషయానికొస్తే.. తల్లిదండ్రుల్ని మనం చూసుకున్న దానికన్నా అదృష్టం ఇంకేదీ ఉండదు. అది చాలా ముఖ్యం. అలా నా తల్లిదండ్రుల్ని నేను చూసుకున్నా. ఇప్పటికీ అమల కూడా వాళ్ల అమ్మానాన్నల్ని ఎంతో జాగ్రత్తగా చూసుకుంటుంది. ఇందులో శంభు తాతగా సుధాకర్ అద్భుతంగా చేశారు. తన కొడుకు పాత్రలో మురళీధర్ చక్కగా నటించారు. ఈ నెల 14న మా అమ్మ పుట్టినరోజు. అమ్మానాన్నల ఆశీస్సులు ఈ చిత్రంపై ఉంటాయని నా నమ్మకం అన్నారు. కుటుంబంతో కలిసి చూడాల్సిన చిత్రమిది. అందరి మనసుల్ని హత్తుకుంటుంది' అన్నారు దర్శకుడు ఉదయ్. ఈ కార్యక్రమంలో సుప్రియ యార్లగడ్డ, మురళీధర్ గౌడ్, సుధాకర్, గోమతి, పవన్ సీహెచ్, ప్రసాద్, సురేశ్ గంగుల, ప్రజ్వల్ తదితరులు పాల్గొన్నారు.

----



# మోహన్ లాల్ కుమార్తె విస్మయ

## తుడక్కం మూవీతో అరంగేట్రం

మలయాళ యాక్షన్ థ్రిల్లర్ 'తుడక్కం'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు మోహన్ లాల్ కుమార్తె విస్మయ . జూడ్ ఆంటోనీ జోసెఫ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం రికార్డులు సృష్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఓపెనింగ్స్ సాధించిన మహిళా ప్రాధాన్యమున్న మలయాళ చిత్రంగా నిలిచింది. బాక్సాఫీస్ నివేదికల ప్రకారం.. 'తుడక్కం' మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ. 6.8 కోట్లు వసూలు చేసింది. భారత్‌లో 1100ల థియేటర్‌లలో దీన్ని విడుదల చేశారు. ఓవర్సీస్‌లోనూ దీనికి మంచి స్పందన రావడంతో రికార్డు నెలకొల్పింది. మొదటి రోజు భారత్‌లో రూ. 2.55 కోట్లు సొంతం చేసుకుంది. దీంతో అంతకుముందు కల్యాణి ప్రియదర్శన్ నటించిన 'కొత్తలోక' సినిమా తొలిరోజు (రూ. 6.63 కోట్ల) ప్రపంచ వ్యాప్త వసూళ్లను 'తుడక్కం' అధిగమించింది. విస్మయ మోహన్‌లాల్, ప్రముఖ నిర్మాత ఆంటోనీ పెరుంబావూర్ కుమారుడు ఆశిష్ జోస్ ఆంటోనీలకు ఇది తొలి చిత్రం. 'మీను' పాత్రలో విస్మయ ఎంతో సహజంగా నటించగా, ఆశిష్ సైకో పాత్రలో తన నటనతో భయపెట్టారు. సమాజంలో మహిళలు ఎదుర్కొనే వేధింపులు, లైంగిక దాడులు, మనుగడ కోసం ఒక యువతి చేసే పోరాటం నేపథ్యంలో సాగే ఈ క్రైమ్ థ్రిల్లర్‌లో మోహన్‌లాల్ అతిథి పాత్రలో కనిపించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# శబరిమలకు సంబంధం లేని ఇరుముడి

## దర్శకుడు శివ నిర్వాణ స్పష్టీకరణ




రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న లేటెస్ట్ ఫ్యామిలీ అండ్ డివోషనల్ ఎంటర్‌టైనర్ 'ఇరుముడి'. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా పాటల్లో, టీజర్‌లో రవితేజ అయ్యప్ప మాలలో కనిపించారు. దీంతో ఈ చిత్ర కథపై సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వస్తున్నాయి. శబరిమల బ్యాక్‌డ్రాప్‌లో ఇది రానుందని ప్రచారం మొదలైంది. తాజాగా దీనిపై దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. శబరిమల దేవాలయానికి ఈ సినిమాకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ కథకు శబరిమలతో ఎలాంటి సంబంధం లేదు. సినిమాలో కథానాయకుడి జీవితంలో 41 రోజుల అయ్యప్ప దీక్ష ఒక భాగం మాత్రమే. దీక్షా కాలంలో అయ్యప్ప భక్తులు తమ నియమావళి, అలవాట్ల విషయంలో చాలా నిష్టగా ఉంటారు. వ్యసనాలు ఉన్న ఒక వ్యక్తి ఈ దీక్ష తీసుకోవాల్సి వస్తే.. అతడు మద్యానికి దూరంగా ఉండాల్సి వస్తుంది. అక్కడే కథలో అసలైన సంఘర్షణ మొదలవుతుంది. కఠినమైన నియమాలు ఉండాలి కాబట్టే నేను అయ్యప్ప స్వామి దీక్ష నేపథ్యాన్ని ఎంచుకున్నాను. అంతే తప్ప ఇది శబరిమలకు సంబంధించిన కథ కాదని ఆయన పేర్కొన్నారు ఈ 41 రోజుల కథే స్క్రీన్‌ప్లేకి ప్రధాన బలంగా నిలుస్తుంది. అది సినిమాను మరింత ఆసక్తికరంగా మారుస్తుంది. ఆ దీక్షకు ముందు ఏం జరిగింది.. దీక్షలో ఉన్న సమయంలో ఏం జరిగిందనే విషయాలు ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేస్తాయని శివ నిర్వాణ తెలిపారు. రవితేజకు జోడీగా ప్రియా భవానీ శంకర్ నటిస్తున్న ఈ సినిమా ఆగస్టు 21న ప్రేక్షకుల ముందుకు రానుంది

-------

# రుక్మిణీ వసంత్ మలయాళ ఎంట్రీ..



ఒక్క సినిమాతో మంచి సక్సెస్ అందుకున్నారు అంటే అది హీరోకైనా, హీరోయిన్ కైనా వరుసగా అవకాశాలు వచ్చి పడతాయి. అందులో భాగంగానే మరీ ముఖ్యంగా ఈ మధ్యకాలంలో యంగ్ హీరోయిన్స్ తమ అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంటూ ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. అలాంటి వారిలో రుక్మిణి వసంత్ కూడా ఒకరు. సప్త సాగరాలు దాచేయెల్లో అనే సినిమాతో వెండితెరకు పరిచయమైన రుక్మిణీ వసంత్.. తెలుగులో తొలిసారి నిఖిల్ సిద్ధార్థ్ హీరోగా నటించిన అప్పుడో ఇప్పుడో ఎప్పుడో అనే చిత్రంతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. అయితే ఈ సినిమా పెద్దగా విజయాన్ని అందుకోలేదు. ఆ తర్వాత తమిళ్ లో శివ కార్తికేయన్ సరసన మదరాసి అనే సినిమా చేసింది. కానీ ఈ సినిమా సక్సెస్ కాలేదు. అయితే ఈ సినిమా ప్రమోషన్స్ సమయంలో డైరెక్టర్ ఈమెకు ఇచ్చిన ఎలివేషన్ కారణంగా ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చింది రుక్మిణి వసంత్. సరైన క్యారెక్టర్ పడితే తనను తాను నిరూపించుకోవడానికి ఎప్పుడూ సిద్ధమే అని కాంతారా చాప్టర్ వన్ చిత్రంతో నిరూపించింది. ఇందులో కీలకపాత్ర పోషించిన రుక్మిణి వసంత్.. సినిమా మొత్తం సాఫ్ట్ క్యారెక్టర్ తో ఆకట్టుకొని.. క్లైమాక్స్ లో ఒక్కసారిగా విలనిజం కనబరిచి అందరినీ ఆశ్చర్యపరిచింది. పైగా కొన్ని కొన్ని సన్నివేశాలలో హీరో రిషబ్ శెట్టి నే డామినేట్ చేసింది అంటే.. తన నటనతో ఏ విధంగా మెప్పించిందో అర్థం చేసుకోవచ్చు.అలాంటి ఈమె ప్రస్తుతం ప్రముఖ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న డ్రాగన్ సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. ఇదిలా ఉండగా ఇప్పుడు మరో క్రేజీ ఆఫర్ లభించింది .ఈ విషయాన్ని తన అధికారిక ఇంస్టాగ్రామ్ ఖాతా ద్వారా అభిమానులతో పంచుకుంది. నివిన్ పౌలీ సరసన హీరోయిన్ గా ఛాన్స్ కొట్టేసి.. మాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమయ్యింది. అందులో భాగంగానే ఈమె ఆన్ సెట్ కి వెళ్లిన సందర్భంగా క్లాప్ బోర్డు పట్టుకొని ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. మొత్తానికి అయితే రుక్మిణి వసంత్ మాలీవుడ్ లోకి అడుగుపెట్టడంతో అభిమానులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇకపోతే తాను ఎంతో కాలంగా అభిమానిస్తున్న మాలీవుడ్ సినీ పరిశ్రమలో అవకాశం లభించడంతో తనకు చాలా ప్రత్యేకంగా అనిపిస్తుంది అంటూ రుక్మిణి చెప్పుకొచ్చింది. ఆ ప్రపంచంలో ఒక చిన్న స్థానం సంపాదించడం తనకు ఒక ముఖ్యమైన తొలి అడుగు అని , ఈ ప్రాజెక్టులో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి కూడా ధన్యవాదాలు తెలిపింది. ఈ సినిమాలో నివిన్ పౌలీ హీరోగా నటించడమే కాకుండా తన సొంత బ్యానర్ అయిన పౌలీ జూనియర్ పిక్చర్స్ బ్యానర్ పై మార్టిన్ ప్రాక్కాట్ ఫిలిమ్స్ తో కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇక ఈ చిత్రంలో మలయాళ నటుడు అజు వర్గీస్ కీలక పాత్ర పోషిస్తున్నారు. గతంలో తమలయాల సూపర్ హిట్ కామెడీ మూవీ జయ జయ జయ జయ హే అనే చిత్రానికి సహ రచయితగా పనిచేసిన నషీద్ ఫామీ ఈ చిత్రం ద్వారా దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు.





# టాక్సిక్ రన్‌టైమ్ పై ఆసక్తికర ప్రచారం

ప్రస్తుతం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో



'టాక్సిక్ ఒకటి. యశ్ ప్రధానపాత్రలో గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికర వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. 'టాక్సిక్' రన్‌టైమ్ 3 గంటల 11 నిమిషాలంటూ ప్రచారం జరుగుతోంది. సినిమాలో అధికంగా రక్తపాతం, యాక్షన్ సన్నివేశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. గీతూమోహన్ దాస్ తన కథపై నమ్మకంతోనే ఈ నిడివితో సెన్సార్‌కు పంపారని సమాచారం. ఈ సినిమాను ప్రైమ్ బిగ్ స్క్రీన్ ఫార్మాట్ అయిన ఐమాక్స్‌లో కూడా విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. కన్నడ ఇండస్ట్రీ నుంచి ఐమాక్స్ ఫార్మాట్‌లో విడుదలవుతోన్న రెండో సినిమా ఇది కాగా.. రెండు ఐమాక్స్ చిత్రాలను (కేజీఎఫ్ 2, టాక్సిక్) తన ఖాతాలో వేసుకున్న ఏకైక కన్నడ స్టార్‌గా యశ్ రికార్డు సృష్టించారు. త్వరలోనే దేశవ్యాప్తంగా ఐమాక్స్ బుకింగ్స్ కూడా ప్రారంభం కానున్నాయి. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై భారీ స్థాయిలో విడుదల కానున్న ఈ సినిమాలో యశ్‌కు జోడీగా నయనతార, కియారా అద్వాణీ, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషి, తారా సుతారియా నటించారు.

---------------



# కలెక్షన్లలో కనకరాజు దూకుడు

మెగాహీరో వరుణ్ తేజ్ హీరోగా నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. హారర్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా మొదటి వీకెండ్‌లోనే సుమారు రూ. 37 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి అద్భుతమైన విజయాన్ని అందుకుంది. ఇక వీకెండ్ ముగిసిన తర్వాత వచ్చిన మొదటి వర్కింగ్ డే అయిన సోమవారం కూడా ఈ సినిమా తన జోరును ఏమాత్రం తగ్గించలేదు. కఠినమైన 'మండే టెస్ట్'ను ఈ చిత్రం చాలా విజయవంతంగా పాస్ అయింది. విడుదలైన నాలుగో రోజు అయిన సోమవారం ఒక్కరోజే బుక్‌మైషో మరియు డిస్ట్రిక్ట్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా 70 వేలకు పైగా టికెట్లు అమ్ముడవ్వడం విశేషం. దీనివల్ల మొదటి వారపు రోజుల్లోనూ సినిమాకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోందని స్పష్టమవుతోంది. ఇలాగే కలెక్షన్స్ కొనసాగితే రాబోయే రోజుల్లోనూ థియేటర్లలో ఈ చిత్రం హవా మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఇదిలాఉంటే, ఈ సినిమా ఘన విజయం సాధించిన సందర్భంగా చిత్ర యూనిట్ సక్సెస్ మీట్‌ను ఘనంగా నిర్వహిస్తోంది. ఈ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటించగా, ఎస్.ఎస్. థమన్ సంగీతం అందించారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు యువి క్రియేషన్స్ మరియు ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com